RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 14 పేజీలు: 08 శనివారం28 జూన్ 2025

## రాహుల్‌కు ప్రశాంత్ కిషోర్ ఛాలెంజ్



ప్రజా గొంతుక డెస్క్ ఇంటర్వ్యూలో ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. గత 30-35 ఏళ్లుగా బీహార్‌ను కార్మికుల రాష్ట్రంగా మార్చారు. బాలల వీపుపై బస్తాలు, యువత చేతిలో పని పరికరాలు.. ఇదే పరిస్థితి. ఇది నితీష్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్ పరిపాలన ఫలితం అని ప్రశాంత్ మండిపడ్డారు. బీహార్ ప్రజల జీవన ప్రమాణాలను పునరుద్ధరించాలంటే ఈ సాంప్రదాయ పార్టీలు తప్పాల్సిందేనన్నారు. ఇక రాహుల్ గాంధీపై కూడా ప్రశాంత్ కిషోర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌కు బీహార్‌లో స్థానం లేదు. రాబోయే ఎన్నికల్లో ఎన్ని ఓట్లు వస్తాయో అంచనా వేయడం కూడా కష్టం. లాలూ ఎన్ని సీట్లు ఇస్తే అంతే అని వ్యాఖ్యానించారు. పొత్తుల సాయం లేకుండా ఒంటరిగా పోటీ చేయాలని రాహుల్‌కు సవాల్ విసిరారు. ధైర్యం ఉంటే సింగిల్‌గా బరిలో దిగండి. ప్రజల మద్దతు ఉందా లేదా తేల్చుకుందాం అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## తల్లిని గెంటేసిన కుమారులు.. ఇల్లు సీజ్..

ప్రజా గొంతుక డెస్క్ తల్లిని గెంటేసిన కుమారుల తీరును రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. రెండ్రోజుల్లో ఇల్లు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసినా స్పందించకపోవడంతో రెవెన్యూ అధికారులు ఆ ఇంటిని సీజ్ చేశారు.సైదాబాద్ తహశీల్దార్ జయశ్రీ మూడు రోజుల క్రితం బాధితురాలి కుమారులకు ఫైనల్ నోటీస్ జారీ చేశారు. రెండ్రోజుల్లో ఇల్లు ఖాళీ చేయక పోతే సీజ్ చేస్తామని హెచ్చరించారు. గడువు ముగియడంతో సిబ్బందితో తహశీల్దార్ రాగా అప్పటికే కుమారులు ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారు. వెంటనే రెవెన్యూ సిబ్బంది ఆ ఇంటిని సీజ్ చేశారు.



## జులైలో అకౌంట్‌లోకి పీఎం కిసాన్ డబ్బులు జమ!



ప్రజా గొంతుక డెస్క్ కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక సాయం చేసేందుకు అనేక పథకాలు అమలు చేస్తోంది. ఇందులో భాగంగానే ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన ను అమలుచేస్తోంది.పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయంగా ఏటా రూ.6 వేలు అందిస్తోంది. ఇక ఈ మొత్తం మూడు విడతలుగా రూ.2,000 చొప్పున నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయి. 2019లో కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించగా.. ఇప్పటివరకు 19 విడతల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ఇక జులై నెలలో 20వ విడత నిధులు విడుదల అయ్యే అవకాశముంది. రైతులు పీఎం కిసాన్ యోజన ఆర్థిక సాయం పొందాలనుకుంటే.. ఈ కేవైసీ తప్పనిసరిగా పూర్తి చేయాలి. ఇక దీనిపై ప్రభుత్వం త్వరలోనే అధికారిక ప్రకటన విడుదల చేసి, తేదీని స్పష్టం చేసే అవకాశం ఉంది.



## ఐదు దేశాల పర్యటనకు ప్రధాని మోదీ

ప్రజా గొంతుక డెస్క్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెల జూలై 2 నుండి 9 వరకు ఐదు దేశాల పర్యటనకు వెళ్లనున్నారుప్రపంచ దక్షిణ దేశాలతో భారతదేశం సంబంధాలను బలోపేతం చేయడానికి ఈ పర్యటనలో ప్రధాని మోదీ ఘనా, ట్రినిడాడ్ ,టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్ నమీబియాలను సందర్శించనున్నారు.

## జై జగన్నాథ్.. కనులవిందుగా పూరి రథయాత్ర..



ప్రజా గొంతుక డెస్క్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిన పూరీ జగన్నాథ రథయాత్ర నేడు అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు పూరీ క్షేత్రానికి తరలివచ్చారు.జై జగన్నాథ అంటూ భక్తుల నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోతోంది. ఈ పండుగను ఏటా ఆషాడ మాస శుక్లపక్ష విదియ నాడు జరుపుతారు. ఈ 9 రోజుల ఉత్సవంలో భాగంగా, జగన్నాథ స్వామి తన సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి 12వ శతాబ్దానికి చెందిన ప్రధాన ఆలయం నుంచి గుండిచా ఆలయానికి యాత్రగా వెళ్తారు. పురాణాల ప్రకారం గుండిచా ఆలయాన్ని స్వామి వారి జన్మస్థలంగా భక్తులు నమ్ముతారు.



## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

ప్రజా గొంతుక డెస్క్ ఎగువన కర్ణాటక, మహారాష్ట్ర పశ్చిమ కనుమల్లో కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం జలాశయానికి భారీగా వరద కొనసాగుతోంది.జూరాల, తుంగభద్ర ప్రాజెక్టుల నుంచి కొన్ని రోజులుగా వరద వచ్చి చేరుతుండటంతో జలాశయం నీటి మట్టం రోజురోజుకూ పెరుగుతోంది. బుధవారం నుంచి గురువారం సాయంత్రానికి 88,272 క్యూసెక్కుల మేర వరద నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 115.7856 టీఎంసీల నీటి లభ్యత ఉండగా, 863.10 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 885 అడుగులు కాగా, పూర్తిస్థాయి నీటిమట్టం 215 టీఎంసీలు. తుంగభద్ర ప్రాజెక్టుకు 30 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. కాగా, ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి దిగువకు స్థిరంగా వరద కొనసాగుతుండటంతో గురువారం జూరాల ప్రాజెక్టు 12 గేట్లు ఎత్తేశారు.

## ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం కౌన్సిలింగ్ షెడ్యూల్




ప్రజా గొంతుక డెస్క్ ఫస్ట్ ఫేజ్ కౌన్సిలింగ్ షెడ్యూల్:జూన్ 28న ప్రారంభం కానున్న మొదటి ఫేజ్ కౌన్సిలింగ్జూన్ 28 నుంచి జులై 7 వరకు అప్లై, పేమెంట్, స్లాట్ బుకింగ్ ప్రక్రియజులై 1 నుంచి 8 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్జులై 6 నుంచి 10 వరకు కాలేజీలను విద్యార్థుల ఎంపిక చేసుకునే ఛాన్స్జూలై 10 ఆప్షన్ల ఫ్రీజింగ్జులై 13న మాక్ సీట్ కేటాయింపుజులై 14, 15 న కాలేజీల ఎంపికల మార్పులకు అవకాశంజులై 18న ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు జులై 18 నుంచి 22 వరకు ట్యూషన్ ఫీజు చెల్లింపు, వెబ్ సైట్ లో రిపోర్ట్ చేసే వీలుఎప్ సెట్ సెకండ్ ఫేజ్:జులై 25న సెకండ్ ఫేజ్ ప్రారంభంజులై 26న ధ్రువపత్రాల పరిశీలనజులై 26,27 తేదీల్లో కాలేజీల ఎంపిక చేసే అవకాశంజులై 30న సీట్ల కేటాయింపుజులై 31 నుంచి ఆగస్టు 2 వరకు కాలేజీల్లో విద్యార్థుల రిపోర్టింగ్చివరి ఫేజ్ ఎప్ సెట్ కౌన్సిలింగ్:ఆగస్టు 5న ప్రక్రియ ప్రారంభంఆగస్టు 6న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ఆగస్టు 6,7న తేదీల్లో కాలేజీల ఎంపికఆగస్టు 10న సీట్ల కెటాయింపుఆగస్టు 11 నుంచి 13 వరకు కాలేజీల్లో రిపోర్టింగ్

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం28 జూన్ 2025

# నర్సాపూర్ లో మెగా జాబ్ మేళా

ప్రజా గొంతుక:



నర్సాపూర్ గ్రామీణ ప్రాంతాలలో ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు రాక ఎంతో మంది నిరుద్యోగ యువతి యువకులు ఉద్యోగాలకోసం ఎదురుచూస్తున్నారు.నిరుద్యోగ యువతి యువకులను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి నర్సాపూర్ లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు.మెగా జాబ్ మేళా ఈ నెల 29న ఉదయం 9గంటలకు నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి కృష్ణ గార్డెన్ లో ఉంటుందని , ఈ జాబ్ మేళా లో నర్సాపూర్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.వివిధ పేరుపొందిన 600కంపెనీలలో 1000పైగా ఉద్యోగాలలో అవకాశం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు

# ఉచిత బస్సు ప్రయాణ పథకంలో కండక్టర్ల తీరుపై విమర్శలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణలో మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకంలో కండక్టర్ల తీరుపై విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలోని మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు ఆధార్ లేదా ఇతర గుర్తింపు కార్డు చూపించి జీరో టికెట్ పొందవచ్చు. అయితే చాలా మంది కండక్టర్లు ఆధార్ కార్డును మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ముఖ్యంగా, అప్డేట్ చేయని ఆధార్ కార్డులు ఉన్న ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్నారు. నల్గొండలో అప్డేట్ ఆధార్ లేని కారణంగా చంటిబిడ్డతో ఉన్న మహిళను బస్సు దింపేయడం తాజాగా వివాదాస్పదమైంది.జీరో టికెట్ తీసుకునేందుకు ఆధార్ కార్డు లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు కలిగి ఉండాలి. ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్ మొదలైనవి కండక్టర్‌కు చూపిస్తే గుర్తింపు కార్డును పరిశీలించిన తర్వాత కండక్టర్ వారికి జీరో టికెట్ జారీ చేస్తారు. ఈ టికెట్‌కు ఎలాంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే చాలా మంది ఆర్టీసీ బస్ కండక్టర్లు.. ఆధార్ ఉంటేనే జీరో టికెట్ జారీ చేస్తున్నారు. లేదంటే టికెట్ డబ్బులు చెల్లించాలని చెబుతున్నారు. ఆధార్‌తో పాటు ఇతర ఏ గుర్తింపు కార్డు ఉన్నా.. ఉచిత ప్రయాణానికి అనుమతించాలని ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా.. క్షేత్రస్థాయిలో మాత్రం కండక్టర్లు ఆధార్ కార్డును మాత్రమే ప్రామాణికం తీసుకుంటున్నారు.అందులోనూ అప్డేట్ చేసిన ఆధార్ కార్డుకు మాత్రమే జీరో టికెట్ జారీ చేస్తున్నారు. చాలా మంది ఇప్పటి వరకు ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోలేదు. దీంతో కార్డులోని ఫోటోతో ప్రయాణం చేసే వారు సరిపోలటం లేదు. దీంతో అప్డేట్ లేదని కారణంతో డబ్బులిచ్చి టికెట్ తీసుకోవాలని కండక్టర్ చెబుతున్నారు. తాజాగా.. నల్గొండ జిల్లాలో ఓ మహిళా ప్రయాణికురాలిని ఆధార్ అప్డేట్ లేదని కండక్టర్ మధ్యలోనే ఆమెను బస్ నుంచి కిందకు దించేశాడు. సూర్యాపేట నుంచి నల్గొండ వెళ్తున్న బస్సులో ఈ ఘటన చోటు చేసుకుంది. చేతిలో చంటిబిడ్డ ఉన్నా ఏ మాత్రం కనికరం లేకుండా.. రోడ్డుపైనే ముగ్గురు మహిళలను వదిలేశాడు.ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆధార్ కార్డ్ అప్డేట్ లేకుంటే ఏదైనా ఇతర గుర్తింపు కార్డును పరిగణలోనికి తీసుకోవాలని అంతే కానీ మహిళల పట్ల ఇంత కఠినంగా వ్యవహరించటం సరి కాదని నెటిజన్లు వాపోతున్నారు. దాంతో పాటుగా ఆధార్ కార్డుతో ప్రయాణం చేసేవారిని కండక్టర్లు చులకనగా చూస్తున్నారని.. డ్రైవర్లు సైతం బస్సులు ఆపటం లేదని పలువురు కామెంట్లు పెడుతున్నారు.

# భారత రాజ్యాంగం రక్షింపబడినప్పుడే

## బహుజనులకు రక్షణ ఉంటుంది.రామ్ లక్ష్మణ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



బీఎస్పీలో చేరికలు బహుజన చైతన్యానికి నిదర్శనం బహుజనులు ఐక్యతతో అగ్రవర్ణ ఆధిపత్య కులాల పార్టీల కుట్రలను తిప్పి కొట్టాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోనీ బీఎస్పీ కార్యాలయంలో పార్టీ చర్ల మండల ఉపాధ్యక్షులు గోగికార్ రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో చర్ల గ్రామస్తులు ఎస్.కె జహురుద్దీన్ చింత శ్రీనివాస్ లు పార్టీలో జాయిన్ అవ్వడం జరిగింది ముందుగా గోగికార్ రామ్ లక్ష్మణ్ వీరిద్దరికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.పార్టీని పార్టీ నాయకత్వాన్ని నమ్మి పార్టీలోకి వచ్చిన వీరికి ధన్యవాదాలు తెలియజేశారు. నిరంతరం పార్టీ వీరి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు.వీరు బిఎస్పీలో చేరడం బహుజన చైతన్యానికి నిదర్శనం అని ఈ చేరిక బిఎస్పి బలోపేతానికి తోడ్పడుతుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీ ప్రజలకు అధికారం తీసుకురావాలని బీఎస్పీ ఆధ్వర్యంలో జరుగుతున్న బహుజన ఉద్యమాకి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిఎస్పి చర్ల మండల ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్. బీఎస్పీ చర్ల మండలం ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ కుమార్. పార్టీ సీనియర్ నాయకులు కొండా చరణ్. తదితరులు పాల్గొన్నారు.


# జాతీయ విద్యుత్ భద్రత వారోత్సవాలపై అవగాహన...లైన్ ఇన్స్పెక్టర్ భూక్య బాలు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట//





హన్మంతాపూర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్యామల అధ్యక్షతన, ప్రమాద రహిత సమాజం కొరకు భద్రత వారోత్సవాలు పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు, వారి తల్లిదండ్రుల ఉద్దేశించి విద్యుత్ పరంగా వాడకం లో నాసిరకం కరెంట్ వైర్లతో ఇండ్ల వద్ద ఇనుప రేకులకు తాకే సర్వీస్ వైర్ మరియు బట్టలు ఆరవేసే జి ఐ వైర్ దండాల పై ప్రస్తుత వర్షాకాలం లో సంభవించే అవాంచిత విద్యుత్ సంభందిత ప్రమాదాల నివారణ గురించి మరియు విద్యుత్ ను పొదుపుగా వాడకం మరియు అత్యవసర సమయంలో సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1912 డయల్ చేయడం గురించి బడి పిల్లలకు అర్థం అయ్యేవిధంగా అవహాగాన సదస్సును ఏర్పాటు చేశామని లైన్ ఇన్స్పెక్టర్ భూక్యబాలునాయక్ విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో లైన్ ఇన్సిపెక్టర్ పి. హేమంత్ అసిస్టెంట్ లైన్ శీకాంత్ సహాయకులు మరియు ఉపాధ్యాయులుల బి. శివరాం కే. ఆగయ్య శ్రీ జి. శ్రీనివాస్, జి. అనితా, యస్. స్వప్న కే. సంగీత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# మున్సిపల్ వర్కర్స్ యూనియన్. ఆధ్వర్యంలో సమ్మె నోటీస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పంచాయతీ కార్మికులు పాల్గొంటున్నారని తెలియజేస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిపి ఆఫీస్ నందు గౌరవనీయులు పుల్లయ్య కి సమ్మె నోటిస్ అందజేయడం జరిగింది.అనంతరం ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామెల్,మాట్లాడుతూకనీస వేతనము లేక అతి తక్కువ వేతనాలతో అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను విస్మరించి,44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లు గా కుదించి కార్మిక హక్కులను హరిస్తుంది. 8 గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధానం తీసుకొస్తుంది. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని దేశంలోని కార్మిక సంఘాలు సంయుక్తంగా తొమ్మిది జులై 2025న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, 2016 అక్టోబర్ 26 తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అమలు చేయాలని కార్మిక సంఘాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాం. కార్మికులకు నెలకు కనీస వేతనం 26000 ప్రకటించి,అమలు చేయాలని, దేశంలోని కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక ప్రయోజనాలను విస్మరించి,కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం పనిచేస్తుంది.ఇప్పటికైనా గ్రామపంచాయతీ%డ% మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, మరోసారి గుర్తు చేస్తున్నాం .స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నిర్మాణం చేస్తున్నాం.కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జరుగుతున్న 9 జూలై సమ్మెలో పంచాయతీ%డ% మున్సిపల్ కార్మికులం పాల్గొంటున్నామనితమరికి తెలియజేస్తున్నాం. అదేవిధంగా గత మూడు నెలలుగా పంచాయతీ కార్మికులకు వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే వేతన బకాయిలు ఇప్పించుటకు కృషి చేయాలని మా యూనియన్ తరపున కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్, మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు నరసింహారావు మోహన్ రావు కత్తుల ఎర్రయ్య రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# వివిధ రకాల వ్యాధులపై అవగాహన సదస్సు.

టిబి ముక్త అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాది,రక్తపోటు,హెచఐవి, ధూమపానము,మధుమేహము, తదుపరి వ్యాధులపై అవగాహన సదస్సు.

జిల్లా టిబి అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్,డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్.

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రం సబ్ సెంటర్ పరిధిలో జిల్లా టిబి అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్, కుల్కచర్ల ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ కిరణ్ కుమార్ గౌడ్ టిబి ముక్తాభియాన్ కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధ,రక్తపోటు,హెచఐవి, ధూమపానము,మధుమేహము, తదుపరి వ్యాధులపై అవగాహన కల్పించినారు.అవసరమైన వారికి టీబీ టెస్ట్ డోస్ 10 మందికి ఇవ్వడం జరిగింది.ఎక్స్రే పరీక్షకు 12మంది పంపించినారు.అవసరమైన వారికి టీబీ పట్ల పరీక్షలు చేయించినారు. 15 రోజుల పైబడిన వారికి దగ్గు ఛాతిలో నొప్పి జ్వరము బరువు తగ్గుట ఆయాసము ఉన్నవారు కచ్చితంగా తెమల పరీక్ష చేయించుకోవాలని సూచించారు.పౌష్టికాహారం కొరకు ప్రతి టిబి పేషెంటుకు 1000 రూపాయలు ప్రతి నెల వారి బ్యాంకు ఖాతాలో జమ చేయబడును మరియు వీరికి 6 నెలలు మందులు ఉచితంగా అందించబడును.అదేవిధంగా హెచ్ఐవి తో ఉన్న ప్రతి ఒక్కరూ తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించినారు.ఈ కార్యక్రమము 100 రోజులు టిబి అవగాహన కల్పించడం సర్వే చేయించి 42 మందికి పేషెంట్స్ ను గుర్తించడం వారికి మందులు సరఫరా చేయడము జరుగుతుందని జిల్లా టిబి అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయలక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ అంజు నాయక్,గోపాల్,టిబి హెల్త్ విజిటార్ రాజు నాయక్,మరియు ఏఎన్ఎం జ్యోతి,ఆశలు,ప్రజలు పాల్గొన్నారు.




# జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లేష్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-




తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో, ఏఐటీయూసీ అనుబంధంగా అచ్చంపేట ఎంఈఓ ఆఫీసులో స్ట్రాంగ్ టీచర్ రఘుకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్. మల్లేష్ మాట్లాడుతూ, జూలై 9వ తేదీన జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయడానికి మధ్యాహ్న భోజన కార్మికులు సైతం మద్దతు తెలుపుతున్నారని తెలిపారు.మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే, కార్మికులకు సంబంధించిన 44 చట్టాలను నాలుగు లేబర్ కోడుల్లో విలీనం చేయడం ద్వారా కార్మికులపై పని భారం పెంచిందని విమర్శించారు. గతంలో ఎనిమిది గంటల పనిదినం ఉండగా, ప్రస్తుతం 12 గంటలు పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందని, ధరల పెరుగుదలతో కార్మిక వర్గాలు కష్టాల్లో మునిగిపోతున్నాయని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వర్కర్స్‌కు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, సంవత్సరంలో రెండు జతల కాటన్ దుస్తులు పంపిణీ చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వంటి సంక్షేమ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.సమ్మెకు సమగ్ర మద్దతు ఇవ్వాలని, కార్మిక హక్కుల కోసం ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలిపాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తాలూకా కార్యదర్శి పెర్ముల గోపాల్, మధ్యాహ్న భోజన కార్మికులు కలమ్మ, రాములమ్మ, అచ్చమ్మ, పార్వతమ్మ, లలిత, అలివేళ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# యువత ఉపాధి రంగంలోరాణించాలి

ఆరోగ్య పరీక్షల కొరకు సువర్ణ డైగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవం.
సొసైటీ చైర్మన్ మొగులయ్య, బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం పెద్ద గేట్ పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి ముఖాద్వారం పక్కన కోస్గి మండలం నాచారం గ్రామ యువకుడు డబ్బు రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సువర్ణ డైగ్నోస్టిక్ సెంటర్ షాపును ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ మొగులయ్య,కాంగ్రెస్ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ చేతులమీదుగా ప్రారంభోత్సవం చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ పోలేపల్లి రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆసిస్సులతో యువత ఉపాధి రంగంలో రాణించి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత విపరీతంగా పెరిగిపోయిందని ఎవరిమీద ఆధారపకుండా స్వయం ఉపాధి రంగంలో రానించాలని అన్నారు.కేవలం ప్రభుత్వ ఉద్యోగాలే రావాలని ఏమి లేదు కాబట్టి వ్యాపార రంగంలో రాణించాలంటే ప్రతిభ ఉంటే చాలని కొనియాడారు.ఈ డైగ్నోస్టిక్ సెంటర్ లో మూత్ర,రక్త,హార్మోనల్ పరీక్షలు చేయడం జరుగుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా ఉండడానికి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్య గౌడ్,మార్కెట్ డైరెక్టర్ నాగని ఎల్లయ్య,పోలేపల్లి కృష్ణయ్య,ఊరడి చంద్రయ్య,నాగని బిచ్చయ్య,సురేష్,లాలు,ఘంటసాల పెంటయ్య,తుప్పలి వెంకట్ రాములు,మొగులయ్య,దొమ్మ వెంకట్,నాగని మురళి, మహేష్,డైగ్నోస్టిక్ సెంటర్ కుటుంబ సభ్యులు, యువకులు,మహిళలు,తదితరులు ఉన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన.

ముఖ్యఅతిథిగా హాజరైన ఆవుల రాజిరెడ్డి. పిల్లుట్ల గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ ఆధ్వర్యంలో, శివంపేట.ప్రజా గొంతుకు న్యూస్, జూన్ 27:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన, భూమి పూజ, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి 30 లక్షలతో భూమి పూజ,కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డికీ ఘన స్వాగతం పలికిన పిలుట్ల గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను నెరవేరుస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మన్నెగారి నాగరాణి, ముప్పిడి పద్మ, పిల్లి సుశీల, మంగళపర్తి మల్లమ్మ, జోగు అంజమ్మ,డప్పు రేణుక,దాసరి కృష్ణవేణి,దాసరి శివమ్మ లకు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,పులిమామిడి నవీన్ గుప్తా, మాజీ జెడ్పిటిసి కమలాపూర్ సింగ్, గోమారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, బుర్ర రామా గౌడ్, సంద్ర సుదర్శనం, గొల్ల బిక్షపతి బబ్బురి మల్లేష్,బబ్బురి శీను బొమ్మిడాయిల శంకర్,ముంద్రాతి బాలేష్,బుర్ర మహేష్ గౌడ్, బండారి నాగేష్,బుర్ర ఆంజనేయులు గౌడ్,వారాల గణేష్,గుర్రాల బాలేష్, పిల్లి మధు,పెద్దపులి సతీష్,సాలె దశరథ్, గాండ్ల కిష్టయ్య, పిల్లి సత్తయ్య,గొల్ల స్వామి, బాసంపల్లి నరసింహులు,దినేష్ రెడ్డి,తలారి హనుమంతు,గుల్లయ్య గారి రవి,గొల్ల శ్రీశైలం,కొత్తపల్లి నాగేష్, ముప్పిడి వీరేష్, దాసరి బాబు, బాల నర్సయ్య, బక్క పోచయ్య, యేసు, పిల్లి సుధాకర్, కర్రె భాను, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక శాఖ మంత్రి వివేక్ చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బి ఆర్ స్ నాయకుల విమర్శలు

టి పి సి సి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథరెడ్డి ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్





మంచిర్యాల జిల్లా శుక్రవారం రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మీడియా సమావేశం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి రఘునాథరెడ్డి మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీ పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న కార్మిక మరియు గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మీద ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు గత అసమర్థ ఎమ్మెల్యే నుంచి ఏం పనులు చేయించుకున్నారో తెలపాలని, వార్డులలో ఏ పని చేయించాలన్న ఎమ్మెల్యే కి విన్నవించడం గాని అడగడం గానీ చేయకుండా అభివృద్ధి పనులు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు. ఐదు సంవత్సరాల కాలంలో శంకుస్థాపనలతో పబ్బం గడిపిన బిఆర్ఎస్ నాయకులు, నిధులను విడుదల చేసి పనులు కంప్లీట్ చేయించిన కాంగ్రెస్ ప్రభుత్వము,మంత్రి పైన ఓర్వని గుణంతో పనికిరాని ఆరోపణలు చేయడం తగదని ఈ సందర్భంగా తెలియజేశారు. గత సంవత్సరన్నర కాలంలో రోడ్లు డ్రైనేజీలు, రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు చక చక చేయించటం ఏ మాత్రం ఇష్టం లేని బిఆర్ఎస్ నాయకులు ఆయన పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. క్యాతనపల్లి అభివృద్ధిని అడ్డుకోవడానికి చేసే ఏ ప్రయత్నం కూడా ఫలించదని, ఈ సంవత్సరంలో 15 కోట్లతో తెలంగాణ అర్బన్ డెవలప్మెంట్ నిధులతో ప్రజ అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలియచేసారు. ఇవే కాకుండా రామకృష్ణాపూర్ పట్టణానికి 5 ఎకరాలలో డంప్ యార్డ్, స్మశాన వాటిక దానికి అవసరమైన మౌలిక వసతులను కల్పించనున్నామని తెలియజేశారు.గత ప్రభుత్వ బి ఆర్ ఎస్ మాజీ కౌన్సిలర్లు పనులకు పాతర వేసి శంకుస్థాపనలు చేయించుకొని అధికారం ముగిసిన వెంటనే మేము వార్డులో ఆ పని చేయించాము ఈ పని చేయించామని రోడ్డు ఎక్కి చెప్పుకున్న వార్డులలోని ప్రజలు పట్టించుకోవటం కష్టమని,ఇవన్నీ ఓట్ల కోసం బి ఆర్ఎస్ నాయకులు పడుతున్న పాట్లు అని ప్రజలకు తెలియదా అని ఎద్దేవా చేశారు.ఇకనైనా అవన్నీ మానుకొని అభివృద్ధికి అడ్డు తగలకుండా ఉండటం బి ఆర్ ఎస్ నాయకులకు శ్రేయస్కరమని సూచించారు. మున్సిపాలిటీ ప్రజలకు అవసరమైన పనులు, సమస్యల పరిష్కారానికి మంత్రి వివేక్ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, జిల్లా అధికార ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు పలిగిరి కనకరాజు, గోపు రాజం,బొద్దుల ప్రేమ్ సాగర్, ఓ ప్లేట్ సురేష్, మారేపల్లి రాజయ్య,సంఘ రవి,నాగుల రాజ్ కుమార్, లెక్కల అనిల్,భాస్కర్, రాంసాయి,నగేష్, బాలకృష్ణ,రవి, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారమహిర్ కి బహిరంగ లేఖ

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల పట్టణంలో శుక్రవారం బీసీల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని జాతీయ బీసీ కమీషన్ చైర్మన్ హంసరాజ్ గంగార మహీర్ కి మంచిర్యాల జిల్లా బీసీ నాయకులు బహిరంగ లేఖ రాసినారు 1) కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి 2) రెండు లక్షల కోట్లతో బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి 3) ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగే బీసీల సామాజిక రక్షణ భద్రతకై బీసీ ఆక్ట్ ఏర్పాటు చేయాలి 4) 50 శాతం సీలింగ్ రిజర్వేషన్లు ఎత్తివేయాలి 5) బీసీల్లో రోస్టర్ విధానాన్ని అమలు చేసి ఎస్సీ, ఎస్టీ లాగే బ్యాక్లాగ్ పోస్టు బిసి వర్గాలకు వర్తింపు చేయాలి 6) బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి 7) జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయించాలి 8) అత్యాచార నిరోధక చట్టాన్ని బీసీలకు సైతం వర్తింప చేయాలి 9) జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను అమలు చేయాలి 10) కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో బీసీలకు 50% రిజర్వేషన్లు అమలు చేయాలి 11) ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ రద్దు చేయాలి అని దేశంలో రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా మా న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ ఏ ప్రభుత్వం ఏ ఒక్క డిమాండ్ పరిష్కరించిన పాపాన పోలేదు బిసి కమిషన్ చైర్మన్గా మీరు మా డిమాండ్లను పరిష్కరించాలని బహిరంగ లేఖలో వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్ సీనియర్ నాయకులు తుల మధుసూదన్ కర్రె లచ్చన్న గజ్జెల్లి వెంకన్న శాఖపురి భీంసేన్ కీర్తి బిక్షపతి అంకం సతీష్ షేక్ సల్మాన్ ఖాన్ వేముల అశోక్ గాజుల ప్రభాకర్ ఎస్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీ భక్తాంజనేయ సేవా స్వామి సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో:జూన్:27





శ్రీ భక్తాంజనేయ సేవా స్వామి సంస్థ ఆధ్వర్యంలో ఆషాడ మాసం శ్రీ వారాహి మాత నవరాత్రుల సందర్భంగానల్లగొండ మున్సిపాలిటీ కేంద్రంలోని మాధవ నగర్ కాలనీకి చెందిన భీమనపల్లి రేణుక తల్లి రాములమ్మ తండ్రి ఇద్దరు ఆడపిల్లలు పూట గడవడమే చాలా కష్టంగా ఉన్నందున వారికి నిత్యవసర సరుకులు బియ్యం పప్పులు రెండువేల రూపాయల సరుకులుపంపిణీ చేయడం జరిగిందినల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని కతాల్ గూడెం నికి చెందిన ఇప్ప మరియమ్మ కు ముగ్గురు ఆడపిల్లలు ఉండడానికి స్థలం గాని ఇల్లు గాని భూములు గాని లేవు అలాగే రేషన్ కార్డు కూడా లేదు భర్త లేడు ముగ్గురు ఆడపిల్లలురోడ్ల పైన ప్లాస్టిక్ వస్తువులను ఏరుకొని పిల్లల జీవనం గడుపుతున్నది. వీరు ఖాతాల్ గూడెంలో గుడిసెలో నివసిస్తున్నారు ఆ యొక్క భూమి యజమాని ఎప్పుడు వచ్చి తీయమన్న తీసివేయాలి ఆ యొక్క గుడిసెను వీరికి జీవనం గడపడం చాలా కష్టంగా ఉన్నది వెంటనే కలెక్టర్ మరియు ప్రభుత్వం స్పందించి వీరికి రేషన్ కార్డు మరియు స్థలంతో పాటు ఇల్లు కూడా నిర్మించి ఇవ్వాలని వీరికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన వారు శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ అధ్యక్షుడు తెలంగాణ యువజన సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శి సిరి ప్రగడ శ్రీనివాస శర్మ, శ్రీ భక్తాంజనేయ స్వామి సేవ సంస్థ ముఖ్య సలహాదారులు తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష నరసింహ, రాకేష్ తదితరులు పాల్గొని నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది




# కేసుల సత్వర పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి

సర్వేయర్ తేజేశ్వర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు
సర్వేయర్ తేజేశ్వర్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలి జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 27(ప్రజా గొంతుక)

జిల్లాలో కేసుల సత్వర పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి వెల్లడించారు. ఈరోజు జిల్లా కేంద్రం గంటవీధిలో గల ఇటీవల హత్యకు గురైన తేజేశ్వర్ కుటుంబ సభ్యులను పమర్శించారు. ఎమ్మెల్యే గారు తేజేశ్వర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.జిల్లా కేంద్రానికి చెందిన తేజేశ్వర్ హత్య బాధాకరమన్నారు. ఇటీవల పాతపాలెం లో ఇదే తరహాలో హత్య చేయబడిందన్నారు. ఇలాంటి కేసుల సత్వర పరిష్కారానికి ఫాస్ట్ ట్రాక్ కోర్టులే పరిష్కారం అన్నారు. ఇటువంటి నేరాలకు పాల్పడిన నిందితులను ఆరు నెలల్లోపు శిక్షించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయడం వల్ల నిందితులకు శిక్ష పడడం వల్ల బాధితులకు న్యాయం జరిగినట్లు అవుతుందన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర ప్రభుత్వ పరువు తీసే విధంగా ఉన్నాయని, జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ఫాస్టా కోర్టు ఏర్పాటు చేయడమే మంచిదన్నారు దీని ద్వారా తప్పు చేసిన వారికి త్వరగా శిక్షలు పడే అవకాశం ఉందన్నారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. కేసును త్వరితగతిన చేదించిన పోలీసులను ఎమ్మెల్యే అభినందించారు. నిందితులకు త్వరగా శిక్ష పడేలా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు . ఈ సమావేశంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారు భాస్కర్ , జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, కృష్ణ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు గోవిందు కురుమన్న, ధర్మ నాయుడు కొత్త గణేష్, షాషా జయరాములు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

4

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం28 జూన్ 2025

# ఎమ్మెల్సీ కవితకు తీహార్ జైలులో చిప్ప కూడు తిన్నా తెలుసుకోలేదా నీ తండ్రి కెసిఆర్ విధ్వంసం గురించి ..?

చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత కవితకు ఉందా..? టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ సంజయ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల శుక్రవారం టిడిపి పెద్దపల్లి పార్లమెంటు కన్వీనర్ సంజయ్ కుమార్ మీడియా ప్రకటన విడుదల చేస్తూ ఎమ్మెల్సీ కవితపై విరుచుకుపడ్డాడు భారత దేశంలో ఒక పరిపాలనా దక్షులడిగా పేరు గాంచిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విమర్శించే స్థాయి తెలంగాణ జాగృతి మహిళా నాయకురాలు కవితకు లేదని కుంభకోణాల కుటుంబానికి అంతకన్నా ఏం తెలుస్తుంది బిరియాని రొయ్యల పులుసు గురించి కవిత మాట్లాడితే ఏమి లాభం కెసిఆర్ రేవంత్ రెడ్డి ఇద్దరు టిడిపి పాఠశాలలో పైకొచ్చిన వారే బనకచర్ల వ్యవహారంపై స్పందిస్తూ మాట్లాడిన కవిత వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ దందాలో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో నెలల తరబడి చిప్పకూడు తిన్న కవిత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై విమర్శలకు దిగడం అవివేకం అన్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద నీటిని పట్టుకుని, రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ తాజా ప్రభుత్వ నిర్ణయం ద్వారా పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు పరిపాలనా శక్తిని అందిస్తూ, రాష్ట్రం జలస్వావలంబన దిశగా ముందడుగు వేసేందుకు ఉపక్రమించిన నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయంగా జరుగుతున్న విమర్శ, ప్రతి విమర్శలు ప్రజలకు సముచితంగా తెలిసే ఆస్కారం ఉండాలన్నారు. దీనిపై అర్థవంతమైన చర్చ జరగాలని కోరారు. ఇవేమి పట్టించుకోకుండా మనది మంగళవారం.. మందిది సోమవారం అన్నట్లు బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు గాడి తప్పుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ బిర్యాని తినిపించి దీనిపై అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం లేదన్న కవిత విమర్శలు సరికావని స్పష్టం చేశారు. కేంద్ర జలశక్తి వనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు కూడా ఫిర్యాదులు చేశారని దీనిపై సమాలోచనలు జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వంతోపాటు అదేవిధంగా న్యాయస్థానాలు కూడా ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటాయని ఇవన్నీ పెట్టుకొని బనకచర్లపై రాజకీయంగా లబ్ధి పొందేందుకు కవిత మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదమని అన్నారు. “కదలని బొమ్మకు కవితలు చెప్పినా .. మారని మనిషికి నీతులు చెప్పినా ఒకటేనని” ఆ విషయం కవిత విషయంలో రూఢీ అవుతుందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడుని విమర్శించే ముందు కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తెలంగాణ సమాజంలో లిక్కర్ చిచ్చు పెట్టిన కవిత సొంత కుటుంబాన్ని కూడా వదలకుండా చిచ్చుపెట్టి అటు పార్టీలో ఇటు సమాజంలో ప్రకంపనలు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారని ఘాటుగా స్పందించారు. రాయలసీమను రతనాలసీమగా మార్చుతామని చెప్పింది కవిత తండ్రి కేసిఆర్ కాదా? అని ప్రశ్నించారు. రోజా ఇంటికి కెసిఆర్ ఆయన సతీమణితో పాటు కూతురు కవిత వెళ్లి చాపల పులుసు తినలేదా అని ప్రశ్నించారు. ఆంధ్ర పర్యటనలో ఆనాడు చేసిన వాగ్దానాలు హామీలు మరిచిపోయారా ? అని వాటికి సంబంధించిన మీడియా క్లిప్పింగ్స్ తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు. మీ తండ్రి కెసిఆర్ పరిపాలన విధ్వంసం గురించి మాట్లాడవా..?మీ తండ్రి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి కవిత మాట్లాడితే బాగుంటుందని బక్కని నర్సింలు డిమాండ్ చేశారు. కాలేశ్వరం అక్రమాలపై కెసిఆర్, మీ బావ హరీష్ రావుల తీరుపై నోరు విప్పితే బాగుంటుందని కోరారు. అదేవిధంగా కవిత సోదరులు కేటీఆర్ ఈ ఫార్ములా రేస్, డ్రగ్స్ దందా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కవిత స్పందిస్తే ప్రజలు హర్షిస్తారని పేర్కొన్నారు. లిక్కర్ దందాలో తీహార్ జైలులో చిప్పకూడు తిని హైదరాబాద్ బిర్యానీ రుచి గురించి మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గత పదేళ్లు విధ్వంసం చేసి అన్ని విధాల రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టిన మీ తండ్రి కేసీఆర్ పాలన గురించి ఎన్నో కథలు చెప్పవచ్చని ప్రజలు ఇంకా చెప్పుకుంటున్నారని బక్కని విమర్శలు గుప్పించారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పాఠాలు నేర్చుకుని మీ తండ్రి కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యారని, ఇదే పార్టీ నుండి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని పార్టీ ఎందరికో రాజకీయ భిక్ష పెట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ సెంటిమెంట్ పేరిట అధికారంలోకి వచ్చి అనేక కుంభకోణాలు చేసిన కుటుంబానికి అంతకుమించి ఏం తెలుస్తుందని కవితను ఉద్దేశించి విమర్శించారు..

## ప్రాఫిట్ షూ కంపెనీ ఆధ్వర్యంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

బాసు హనుమంతు నాయుడు గారులి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 27 (ప్రజా గొంతుక)



ఈరోజు గద్వాల పట్టణంలోని ప్రాఫిట్ షూ కంపెని ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 10వ తరగతిలో జిల్లా స్థాయిలో ప్రథమ,ద్వితీయ స్థానములలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రాఫిట్ షూ కంపెనీ వారితో కలిసి,బాసు హనుమంతు నాయుడు గారు అభినందించి,శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం షూ కంపెనీ యజమాన్యం బాసు హనుమంతు నాయుడు గారిని శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రాజా రెడ్డి,గంజిపేట రాజు,వెంకటేష్ నాయుడు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,డి.శేఖర్ నాయుడు,ఎండి.మాజ్,శ్రీ రాములు,ముని మౌర్య,జెహురుద్దీన్,విష్ణు,ఖాలీముల,రాధికా మేడం,ప్రాఫిడ్ షూ మేనేజర్ మనోహర్,ప్రాఫిట్ షూ కంపెనీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పేద ప్రజలకు సేవ చేయడానికి ఉంది

చౌటుప్పల్ ఆసుపత్రిలో పేషంట్లపై డాక్టర్లు సిబ్బంది నిర్లక్ష్యంపై యాదాద్రి డిసిహెచ్ఎస్ కు ఫోన్

హెల్త్ రివ్యూ లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై భరోసా కల్పించే విధంగా ప్రభుత్వ డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది బాధ్యతతో పని చేయాలన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న హెల్త్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం పేద ప్రజలకు సర్వీస్ చేయడానికే ఉన్నదని ప్రభుత్వానికి విద్య వైద్యం అనేవి రెండు కళ్ళ లాంటివని.ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజల వైద్యంపై కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే అదనుగా ప్రైవేట్ ఆస్పత్రిలు ప్రజల జేబులు లూటీ చేస్తున్నాయన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందుతుందని బాగా చూస్తారని ప్రజల్లో నమ్మకం కలిగేలా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లు సిబ్బంది పనిచేయాలన్నారు.ఇటీవల కాలంలో ప్రజలపై వైద్యభారం ఎక్కువగా పడుతుందని దానిని తగ్గించాల్సిన బాధ్యత, ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించే బాధ్యత ప్రభుత్వ డాక్టర్లు సిబ్బందిపై ఉందన్నారు.ప్రభుత్వాసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి పిహెచ్సిలో ,75 శాతం సాధారణ ప్రసవాలు అయ్యే విధంగా టార్గెట్ పెట్టుకోవాలని సూచించారు. ఇప్పటినుండి ప్రతినెల వైద్య శాఖ పై సమీక్ష నిర్వహిస్తానని వచ్చే నెల నిర్వహించే సమీక్షలో పని విధానం పై మార్పురావాలన్నారు. భవిష్యత్తులో ప్రతి వ్యక్తి హెల్త్ ట్రాక్ రికార్డు నమోదు చేయాలని ప్రతి గ్రామ పంచాయతీలో ఒక ప్రాథమిక ఆరప్రయత్నిస్తామన్నారు.చౌటుప్పల్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో డాక్టర్లు సిబ్బంది పేషంట్ల పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ట్రీట్మెంట్ చేయకుండా ప్రైవేట్ ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి స్థానిక నాయకులు తీసుకురాగా వెంటనే యాదాద్రి జిల్లా డిసిహెచ్ఎస్ చిన్న నాయక్ కు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు.. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన ఏ ఒక్క పేషంటును కూడా ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేయొద్దన్నారు.మునుగోడు నియోజకవర్గం లోని అన్ని మండల కేంద్రాలలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేసుకుంటామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరతకు సంబంధించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రజా వైద్యం విషయంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ వైద్యాధికారులు కలిసి టీం వర్క్ గా పని చేయాలని, మీకు మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నాదని, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లకు నాణ్యమైన వైద్యాన్ని అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకాన్ని కలిగించే బాధ్యత మీదన్నారు.ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా డి ఎం హెచ్ ఓ మనోహర్, నల్గొండ డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి,దేవరకొండ ఇన్చార్జి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కళ్యాణ చక్రవర్తి, చౌటుప్పల్ డిప్యూటీ డిఎంహెచ్వో యశోద, వివిధ మండలాల మెడికల్ ఆఫీసర్లు, ఎమ్ ఎల్ హెచ్ పి ఎస్ లు, వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ షాప్ దగ్ధానికికారకులైన వారిని గుర్తించి శిక్షించాలి

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




బోనకల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ప్రెస్ మీట్ జరిగింది.ఈ ప్రెస్ మీట్ లో గోవిందా పురం(%ా%)గ్రామము లో మూసివేసిన పాత మెడికల్ షాపు దగ్ధమైన సంఘటన పై పోలీసులు పూర్తి నిష్పక్షపాతంగా విచారాణ చేయాలని గోవిందాపురం గ్రామానికి చెందిన కళ్యాణపు నాగేశ్వరరావు కోరుతున్నారు. సవంత్సర%శీ% క్రింద కళ్యాణపు కిరణ్ మెడికల్ షాప్ లో డ్రగ్స్ పట్టుబడడంతో షాప్ మూసివేశారు. మూసివేసిన షాప్ అనుమానాస్పదంగా దగ్ధ%శీ% అయింది. దగ్ధానికి ప్రధానంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి ఉంటుందని అక్కడ పరిస్థితిని చూస్తూ ఉంటే అర్థమవుతుంది. లేదా ఎవరైనా కావాలని చేసిన దానిని మేము పూర్తిగా ఖండిస్తున్నాము విచారణలో పూర్తి నిజాలు బయటకు వస్తాయి గ్రామంలో జరుగుతున్న హత్యకు దీనికి ఎటువంటి సంబంధం లేకపోయినా అప్పటికీ కావాలి అని ఒక రాజకీయ పార్టీ పెద్ద నాయకులు రంగం లోకి దిగి దీనిని రాద్ధాంతం చేసి కక్షాపూరితంగా మాట్లాడుతున్నారు. వారి చర్యలు కారణంగా గ్రామంలో శాంతి భద్రతలకు భంగం కలుగుతుంది కావున పోలీసులుఈ సంఘటనపై పూర్తి విచారణ చేసి సరైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమం లో కళ్యాణపు నాగేశ్వరావు ధర్మపురి సత్యనారాయణ దొంతి బోయిన రామారావు ఇస్సాంపల్లి వెంకన్న యేసుపోగు వెంకటేశ్వర్లు కన్నెపోగు గోపాల్ రావు కన్నెపోగు రంజిత్ మరియు యూత్ నాయకులు ఉమ్మనేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్ర రెడ్డి నగర్ కాలనీ లో పర్యటించిన కార్పొరేటర్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జూన్ 27,





రామచంద్రపురం డివిజన్లో ఉన్న రామచంద్రారెడ్డి నగర్ కాలనీ లో గతంలో వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచి ఉంటుంది అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అని మొన్న జోనల్ కమిషనర్ తో కలిసి పర్యటించి,ఎంతో కృషి చేసి సుమారు 35.00 లక్షలతో ఓపెన్ డ్రైన్ నిధులు మంజూరు కాగా ఈరోజు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగ అధికారులతో కలిసి మరియు కాలనీ వాసులతో కలిసి సమస్య ఉన్న ప్రదేశాల్లో పర్యటించి త్వరలోనే 600 ఎంఎం డాయ తో పైప్ లైన్ వేయిస్తాం అని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ యాదవ్.

## యూత్ కాంగ్రెస్ జిల్లా సమావేశం

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):




వికారాబాద్ జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ జిల్లా సమావేశం నిర్వహించినారు. ఈ ఈ సందర్భంగా మాట్లాడుతున్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివసేన రెడ్డి స్థానిక సంవస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు పెట్లోళ్ల సతీష్ రెడ్డి,తాలూకా అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి జగన్, నవాజ్,రామకృష్ణ,నాగవర్ధన్,పుడూర్ భాస్కర్,కులకచర్ల మండల అధ్యక్షులు చింతకాయల జంగయ్య,మండల యూత్ అధ్యక్షులు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ లు,అసెంబ్లీ కోఆర్డినేటర్ పడేగాళ్ల భాస్కర్, మండల కోఆర్డినేటర్ కొమ్ము శ్రీనివాస్,చౌడాపూర్ రాము,కాంగ్రెస్ నాయకులు సోమలింగం,డైరెక్టర్ భరత్ రెడ్డి,పొట్టి మల్లేష్,నల్లమల్ల మొగులయ్య,ఫోతగాళ్ల కృష్ణ, కొడుదుటి బాను,బక్కని శ్రీనివాస్, సాయి,వెంకట్,నర్సిములు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల హాస్పిటల్ వెంటనే ప్రారంభించాలి

గౌరరాజు ధనలక్ష్మి చేగొండి వెంకయమ్మ...

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో మధిరలోని ప్రభుత్వ హాస్పిటల్ సందర్శించి సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాస్పిటల్ నందు పేషెంట్లకు సరిపడా పడకలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాత బిల్డింగ్ వర్షం కురవడం వల్ల నీళ్లు కారుతున్నాయి తేమగా ఉండటం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పేషంట్లకు సరిపడా వసతులు వైద్యం అందుబాటులో ఉండటం లేదని అన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన నూతన బిల్డింగ్ నిరుపయోగంగా మారిందని అన్నారు. రోగని దారుణ పరికరాలు ఎక్కువ రోజులు పని చేయించకపోవడం వల్ల నిరుపయోగంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. మధిర ప్రాంతంలో ఉన్న ఏకైక పెద్ద హాస్పిటల్ ప్రారంభించకపోవడం మధుర నియోజకవర్గ ప్రజలకు తీవ్ర నష్టదాయకమని అన్నారు. అనంతరం హాస్పిటల్ ప్రారంభించాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు పాల్గొన్నారు.



# ఎమ్ ఆర్ పి ఎస్ మన్యంనుపరామర్శించిన

గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 27(ప్రజా గొంతుక)

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని భీం నగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో గద్వాల టౌన్ 25 వ వార్డ్ చెందిన ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు మన్యంకు కాళ్లు సర్జరీ ఆపరేషన్ అయిందన్న విషయాన్ని తెలుసుకొని,ఆసుపత్రికి వెళ్లి మన్యంను పరామర్శించి,ధైర్యంగా ఉండాలని అని సూచించారు. ఈ కార్యక్రమంలో గంజిపేట రాజు, రాజారెడ్డి,వెంకటేష్ నాయుడు,జాంపల్లి భరసింహారెడ్డి డి.శేఖర్ నాయుడు,ఎండి.మాజ్,శ్రీరాములు ముని మౌర్య,కామేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంధకారంలోలడకబజారు రోడ్డు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



గత మూడు సంవత్సరాల నుండి లడక బజారులో వాటర్ ట్యాంక్ దగ్గర నుండి పురుషోత్తం గారు ఇంటి వరకు వీధి దీపములు ఒకటి రెండు మాత్రమే వెలుగుతున్నాయి ఎన్నో పర్యాయములు మున్సిపాలిటీ సిబ్బందికి తెలియ చేయడం జరిగినది ఆ సమయంలో వారు ఒకటి రెండు దీపములు వెలిగించి మా వద్ద దీపములు లేవని తెలియజేస్తున్నారు. దీనివలన ఈ వీధిలో నివసించే వారికి ఈ వీధి ద్వారా ప్రయాణం చేయువారికి చాలా కష్టంగా ఉంటుంది ఇదే వీధిలో శ్రీ స్వామి అయ్యప్ప వారి దేవాలయం కూడా ఉండి ఉన్నది దేవాలయం కు వచ్చు భక్తులు మహిళలు వృద్ధులు చిన్నారులు లకు కూడా చాలా ఇబ్బందికరంగా ఉంటుంది.కావున ఈ వీధి ప్రజలు మీద దయ ఉంచి వీధి దీపములు సంపూర్ణంగా వెలిగే విధంగా ఏర్పాటు చేయగలరని కాలనీ వాసులు కోరుతున్నారు.

# పశుగ్రాసంలేకగోమాతలువిలవిల

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 27:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, దొంతి గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ గోశాల గోమాతలకు పశుగ్రాసం లేక, పస్తులు ఉంటున్నాయి. వారం రోజులుగా గోవులను మేపడానికి పనిమనిషి రావడం లేదు. కావున గోమాతలకు పశుగ్రాసాన్ని అందించడానికి గోమాత సేవకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మండల తాజా మాజీ కోఆప్షన్ మెంబర్ ఎండి లాయక్, మరియు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా తెలుపడం జరిగింది.

# మాదక ద్రవ్యాల వినియోగంతో యువత భవిష్యత్తు అంధకారం అవుతుంది

మధిర రూరల్ సీఐ మధు ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు




సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల అనేక కుటుంబాలు ముఖ్యంగా యువత మత్తుకు బానిసలు అవుతున్నారని మధిర రూరల్ సీఐ మధు అన్నారు. కిష్టాపురం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/ కళాశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల విద్యార్థులు తమ లక్ష్యసాధనకు దూరం అవుతారని సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు ఆకర్షితులవుతారని ఫలితంగా వారి జీవితం అంధకారంలో మగ్గుతుందన్నారు. అందుకే విద్యార్థులు తమ గ్రామాల్లో తల్లిదండ్రుల సహాయంతో యువతను మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా చైతన్యం చేయాలని సూచించారు.జూన్ 26 ను ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ స్థాయిలో ప్రతి ఒక్కరినీ చైతన్యం చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగానే మధిర పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో యువతలో మాదక ద్రవ్యాల నివారణపై ప్రత్యేక చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు . కళాశాల ప్రిన్సిపల్ కనగాల శ్రీనివాసరావు మాట్లాడుతూ జూన్ 26న చైనాలో మొదటి నల్లమందు యుద్ధానికి ముందు జూన్ 25 నల్లమందు వాణిజ్యాన్ని నిర్వీర్యం చేశారని దానికి గుర్తుగా ఈ తేదీని బాదకద్రవ్యాల వాడక వ్యతిరేక దినోత్సవంగా జరుపుకుంటున్నారన్నారు.1989 నుండి ప్రతి సంవత్సరం జూన్ 26న జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఎస్సై లక్ష్మీ భార్గవి మాట్లాడుతూభారతదేశంలో మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటం యొక్క ప్రాముఖ్యతను గుర్తించడానికి వార్షిక దినోత్సవాన్ని పాటించాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు అందులోభాగంగానే మాదకద్రవ్యాల వ్యతిరేక చైతన్య ప్రచారాలు ర్యాలీలు పోస్టర్ రూపకల్పన మరియు అనేక ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఐనాల సైదులు రూరల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీను అధ్యాపకులు సత్యం రామయ్య బుచ్చయ్య స్యాంసన్అనిల్ సుధాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పుష్యమి నక్షత్రం స్వామివారి కల్యాణం సర్వజనులకు సౌఖ్యం,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం జూన్ 27,



రామచంద్రపురం లోని బిహెచ్ఎల్, ఎంఐజి కాలనీలో రామాలయం టెంపుల్ ఆవరణంలో ఈరోజు రాముల వారి కళ్యాణం జరిపించబడింది, ఈరోజు పుష్యమి నక్షత్రం ఉండడం చేత స్వామి వారి కళ్యాణం జరిపించామని ఆలయ కమిటీ వారు తెలియపరిచారు, ప్రతినెల పుష్యమి నక్షత్రములో స్వామి వారి కళ్యాణం జరిపిస్తామని ఆలయ కమిటీ వారు తెలిపారు, స్వామి వారి కళ్యాణం తో పాటు అన్న సమారాధన ( అన్నదానం)కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ కమిటీ వారు తెలిపినారు, ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామి వారి యొక్క కళ్యాణము తిలకించి, అన్న సమారాధనలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించి వెళ్లారని ఆలయ కమిటీ వారు తెలిపారు.



# డ్రగ్స్ రహిత సమాజానికి యువత తోడ్పడాలి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, జూన్ 27 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం, కొత్తపేట శివారులో గల గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ సుబ్రహ్మణ%శీ% మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజానికి యువత ఉద్యమించాలని,నేటి యువత రేపటి భావి భారత పౌరులని వీరిలో కొంతమంది డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని దీనిని గుర్తించి,దీని వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని, డ్రగ్స్ తో పాటు చెడు అలవాట్లను సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాటుల వల్ల ఆలోచన శక్తి నశిస్తాయని, విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం క్రమశిక్షణ చాలా కీలకమని ఎట్టి పరిస్థితిలోను వాటిని కోల్పోద్దని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమ ముఖ్య నిర్వాహకులు విభాగ అధిపతి డాక్టర్ కల్లూరి సతీష్ కుమార్ విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత యువత మధక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ డ్రగ్స్ రహిత సమాజానికి ఎల్లప్పుడూ కృషి చేయాలని సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో ఆనంద్ మరియు కళాశాల సిబ్బంది, విద్యార్థులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్థానిక పాఠశాలల సమస్యలపై ఏబివిపి ఆధ్వర్యంలో డీఈవోకు వినతి పత్రం అందజేత

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 27(ప్రజా గొంతుక)



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని స్థానిక పాఠశాలలోని సమస్యలపై డీఈవోకు వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎమ్ ఏ ఎల్ డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏబీవీపీ ఉపాధ్యక్షుడు తేజ మాట్లాడుతూ నగరంలోని ప్రైవేట్ పాఠశాలలు అనుమతి లేకుండా నడపడం మరియు ఆట స్థలాలు లేకుండా నిర్వహించడం మరియు నిర్ణయించిన ఫీజులు కాకుండా ఇష్టానుసారంగా వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ అదే విధంగా పాఠ్యపుస్తకాలు మరియు నోట్ బుక్స్ పాఠశాలలోనే వేలకు వేల రూపాయల అమ్ముతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరించడం జరుగుతుంది.మీ పరిధిలో ఉన్న ప్రతి ప్రైవేట్ పాఠశాలలని స్థానికేతరులకు కాకుండా స్థానిక నిరుద్యోగులకు అధిక సంఖ్యలలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. కావున ఇలాంటి సమస్యలపై విద్యాధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా వారు అన్నారు. లేనియెడల రాబోవు రోజులలో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఏ ఎల్ డి కళాశాల కార్యదర్శి రమేష్, కళాశాల మీడియా ఇన్చార్జ్ గణేష్, వీరేష్, అంజి, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# 33 వ వార్డులో మీలా వంశీ ఆధ్వర్యంలో

వార్డు ప్రజలకు మంచినీరు సరఫరా ప్రజా గొంతుక న్యూస్,( జూన్ 27)సూర్యాపేట:



జిల్లా కేంద్రంలోని విద్యానగర్ 33వ వార్డులో అండర్ డ్రైనేజీ పైప్ లైన్ మరమ్మతులు వలన పైప్ లైన్ లీక్ అవ్వడంతో వార్డులో ఉన్న ప్రజలు అవసరాల నిమిత్తం గత నాలుగు రోజులుగా మంచి నీటి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొండటంతో పాటు నల్లా నీళ్లు రాకపోవడంతో వార్డు ప్రజల అవసరాల నిమిత్తం 11 వాటర్ ట్యాంకులు తన సొంత ఖర్చులతో మంచి నీటి సరఫరా చేయించినట్లు బిఆర్ఎస్ నాయకులు, 33 వ వార్డు ఇంచార్జ్ మీలా వంశీ శుక్రవారం తెలిపారు. వార్డులో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం28 జూన్ 2025

# ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింట సౌభాగ్యం..

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ. పేదవారి సొంతింటి కలను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.
ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి మంజూరు పత్రాలు అందజేత. డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం కుసుమ సముద్రం పరిధిలోని గోరిగడ్డ తండాలో డిసిసి అధ్యక్షులు,పరిగి శాసనసభ్యులు డాక్టర్ టీ. రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారంగా డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు, మండల ఎస్టీ.సెల్ అధ్యక్షులు రాంచందర్ నాయక్ స్థానిక కాంగ్రెస్ నాయకులుతో కలిసి నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారి సొంతింటి కలను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంకు అదేవిధంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ఋణపడి ఉంటామని నిరుపేద కుటుంబాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,జోగు వెంకటయ్య గౌడ్,మహేష్,వెంకటయ్య, కృష్ణయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మాజీ ఎంపీటీసీ నీలా బాబు,గ్యానింద్ర,పాండు,జాను,సేవ్య నాయక్,శంకర్,అమ్మ,గోపి భాయ్,దేవి భాయ్,మాణిక్య నాయక్, గోరిగడ్డ తండా వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# సాయి చంద్ విగ్రహ ప్రతిష్ఠకు భవ్య ఏర్పాట్లు

జూన్ 29న అమరచింతలో రాష్ట్రవ్యాప్తంగా పాల్గొననున్న కవులు,కళాకారులు, ప్రజాప్రతినిధులు.
దళిత సంఘాల కన్వీనర్ తుప్పలి అశోక్ కుమాంకుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల దళిత సంఘాల కన్వీనర్ తుప్పలి అశోక్ కుమార్ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పోరాట యోధుడు,కవి,రచయిత,మరియు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన స్వర్గీయ వేద సాయి చంద్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఈ నెల 29వ తేదీ (ఆదివారం) సాయంత్రం 4 గంటలకు నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి ప్రముఖ కవులు, కళాకారులు,రాజకీయ నాయకులు, మరియు అభిమానులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు. ఈ వేళ వేద సాయి చంద్ ఆత్మస్ఫూర్తికి నివాళు లర్పిస్తూ ఆయన సేవలను స్మరించనున్నారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా నుండి అత్యధికంగా అభిమానులు పాల్గొనాల్సిందిగా దళిత సంఘాల కన్వీనర్ తుప్పలి అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# అంగవైకల్యాన్ని దాటి నృత్యంలో రాణిస్తున్న అంజనశ్రీకి ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




కళకు శరీర ప్రమాణాలు అడ్డుకావు%% ప్రతిభే ప్రమాణం అనే మాటను నిజం చేస్తూ అంగవైకల్యాన్ని అధిగమించి శాస్త్రీయ నాట్యంలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న కుమారి అంజనశ్రీకి లింగమ్మ రాజేశ్వర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రగతి హైస్కూల్ లో ఘనంగా సన్మానం జరిగింది. స్కూల్ యాజమాన్యం,అధ్యాపకులు, విద్యార్థులు అంజనశ్రీ ప్రతిభకు మన్ననలు తెలిపారు. ఆమెను చూసి 'జూనియర్ సుధా చంద్రన్' అంటూ పలువురు అభినందించారు. అంగవైకల్యంతోనూ తన కలలను వదలకుండా, నృత్యంలో నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ అందరి గుండెల్లో స్థానం సంపాదించుకున్న అంజనశ్రీ ప్రయాణం ప్రతి విద్యార్థికి, ప్రతి కళాభిమానికి ప్రేరణగా నిలుస్తుందని చైర్మన్ ఎ. మచేందర్ రెడ్డి పేర్కొన్నారు. సంప్రదాయ నాట్యాన్ని ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న అంజనశ్రీకి వేదికపై సన్మానంతో పాటు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు స్పీకర్లు మాట్లాడుతూ,అంజనశ్రీ నిరంతర కృషి,ఆత్మవిశ్వాసం,శ్రద్ధ ప్రతి యువతికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి ప్రిన్సిపాల్ బాలె శేఖర్, ట్రస్ట్ చైర్మన్ మచేందర్ రెడ్డి, యోగ గురువు రాజారెడ్డి,మచ్చ దేవదాస్ మాస్టర్,బొమ్మకంటి గౌతమి,ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# జులై 9వ తేదీన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి...

సీఐటీయూ పిలుపు...ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





జులై 9వ తేదీన జరుగు దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు పేర్కొన్నారు. మధిర సీఐటీయూ ఆఫీసు నందు సీఐటీయూ కన్వీనింగ్ కమిటీ పడకంటి మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శీలం నరసింహారావు మాట్లాడుతూ జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగు సమ్మెను జయప్రదం చేయాలని, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా విభజించి కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తుందన్నారు. అంతేకాకుండా కార్మికులకు 26 రూపాయలు వేతనం చెల్లించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, వెల్ఫేర్ పండులోకి వచ్చిన చందా నిధులతో నిర్మాణ కార్మికులకు ఈఎస్ఐ కవరేజ్ ఇవ్వాలని ఫంక్షన్ తో సహా సమగ్ర సామాజిక పద్ధతిలో భాగస్వామ్యాలను చేయాలని తదితర 20 డిమాండ్లతో కూడిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జులై 9 వ తారీకు జరిగే దేశవ్యాప్త సమ్మెలోసంఘటన కార్మికులు వ్యవసాయ కార్మికులు రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో హమాలీలు ఆర్డబ్ల్యూఎస్ కార్మికులు మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గిగ్ వర్కర్స్ సమస్యలపై ప్రభుత్వం ఆలోచిస్తుంది

## మంత్రి వివేక్ వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్




మంచిర్యాల తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం కార్మిక మరియు గనుల శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి గిగ్ వర్కర్స్ (ఫుడ్ డెలివరీ, క్యాబ్, లాజిస్టిక్స్ రంగాల వలంటరీ కార్మికులు) ఎదుర్కొంటున్న సమస్యలు, ఆర్థిక భద్రత, ఆరోగ్య బీమా, ఉద్యోగ హక్కులు తదితర అంశాలపై నవీన కాలంలో గిగ్ వర్కర్ల పాత్ర ప్రాముఖ్యంగా మారింది. వారికి సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చట్టపరమైన, విధానపరమైన మార్గాలను అన్వేషిస్తోంది మంత్రివర్యులు పేర్కొన్నారు

# ప్రతి ఒక్కరూ తమ పరిసరాలు పరిశుభ్రంగావుంచుకోవాలి

.మున్సిపల్ డి ఇ సత్యా రావు, సానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్
24 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అన్నమయ్య రాము




ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 27)సూర్యాపేట:ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని మున్సిపల్ డి ఇ సత్యారావు, సానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, 24 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ అన్నమయ్య రాము అన్నారు. శుక్రవారం పట్టణంలోని 24 వ వార్డులో మున్సిపాలిటీ నిర్వహించిన 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా వారు మాట్లాడారు. ప్రజలందరూ తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచించారు. వీధుల్లో సంచరించే పెంపుడు కుక్కలకు బెల్ట్లు వేసి, టీకాలు వేయించాల్సిన బాధ్యత యజమానులపై ఉందని తెలిపారు. మున్సిపాల్టీ సరఫరా చేస్తున్న మంచినీటి నమూనాలను టెస్టింగ్ చేయించినట్లు వివరించారు. నిరుపేద మహిళలకు స్వయం సహాయక సంఘాలపై అవగాహన కల్పించి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చొరవ తీసుకుంటున్నట్లు చెప్పారు. అలాగే చిరు వ్యాపారులు, దుకాణదారులకు స్ట్రీట్ వెండర్ సంఘాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు తీసుకున్నట్లు వెల్లడించారు. వ్యాపార సంస్థలకు ట్రేడ్ లైసెన్స్ వసూలు చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో శిధిలావస్థలో ఉన్న భవనాలలో నివసిస్తున్న వారు ఖాళీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత, వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి అబ్బాస్, చెరకు రాము, నల్ల నల్లమల్ల సైదులు, నారాయణా వారి, ఉపేందర్ గౌడ్, బొల్లెద్దు వెంకన్న, పోతు లక్ష్మి , జవాను కొమ్రు, వార్డు అధికారి నాగమణి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా డిసిసి లీగల్ సెల్ మీడియా కన్వీనర్ కొత్త ప్రకాశ్ పుట్టిన రోజు వేడుకలు..

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్

డిసిసి లీగల్ సెల్ మీడియా కన్వీనర్, కరీంనగర్ బార్ అసోసియేషన్ మాజీ సెక్రెటరీ, సీనియర్ న్యాయవాది కొత్త ప్రకాశ్ జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణ లో కొత్త ప్రకాశ్ జన్మ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి శాలువ తో సన్మానించారు. కార్యక్రమం లో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు జిల్లా కోర్టు పిపి జూలూరి శ్రీరాములు,సీనియర్ న్యాయవాదులు సుదగొని జనార్ధన్ గౌడ్, తునికి పవన్ , కటకం శ్రవణ్, చిట్టంపల్లి కిరణ్ కుమార్, పంజాల విజయ్ భాస్కర్, జి విలాస్ రావు, కొండూరి మహేందర్ గౌడ్, గుజ్జ సతీశ్ ,డి.వి.రమణ, చంద్రపాటి కిరణ్ కుమార్ , చెప్యాల శ్రీనివాస్, కొత్త నరసింహారెడ్డి, ముని వేణు గోపాల్, గిన్నె సతీష్, తదితరులు పాల్గొని కొత్త ప్రకాశ్ కు జన్మ దిన శుభాకాక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించిన కార్యనిర్వహణఅధికారిశోభారాణి

వలిగొండ జూన్ 28 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండలంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో కార్య నిర్వహణ.అధికారి శోభారాణి శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు అలాగే ప్రైమరీ హెల్త్ సెంటర్ ను మరియు కే.జీవి బీ వలిగొండ.సందర్శించారు మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఎంపీడీవో జితేందర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు



# పదవీ విరమణ పొందిన ప్రిన్సిపల్ సరోజమ్మ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో పదవీ విరమణ పొందినకొండూరు సరోజమ్మ గోపాల్ రెడ్డి. ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవము కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## అంగన్వాడి బిల్డింగ్ కు శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అంగన్వాడీ బిల్డింగు సాంక్షన్ కావడం జరిగింది దీని అంచనా విలువ12 లక్షల రూపాయలు ఈ బిల్డింగుకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి గ్రామ సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఢిల్లీ శేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### సిపిఎం పార్టీ సభ్యుల నియోజకవర్గస్థాయి

## రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో :జూన్: 27

ఈనెల 30వ తేదీ సోమవారం నాడు హాలియాలోని విశ్రాంతి ఉద్యోగుల భవన్ లో నిర్వహించే సిపిఎం పార్టీ సభ్యుల నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని రేగులగడ్డ గ్రామంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను,మండల కమిటీ సభ్యులు నల్లబోతు సోమయ్య పార్టీ సభ్యులు పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన పబ్బు రాజుగౌడ్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో కొయ్యలగూడెం గ్రామానికి చెందిన గంజి శివజ్యోతి కి 51,000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లక్కారం కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మునుగోడు ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్ కాంగ్రెస్ చౌటుప్పల్ మండలం అధ్యక్షులు బోయ దేవేందర్ చౌటుప్పల్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భార్గవ్ కొయ్యలగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం కొయ్యలగూడెం కాంగ్రెస్ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్ ఎర్రగుంట నరసింహ ఏల మురళి పొట్ట బత్తిని పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.





### బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో

## కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులు చేసుకోండి

ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శనివారం ఉదయం 11 గంటలకు కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ తెలంగాణ పీజీ గెట్ పీజీ ప్రవేశ పరీక్షల ఎంట్రెన్స్ పై ఫోన్ ఇన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. బెల్లంపల్లి పరిసర ప్రాంతంలో డిగ్రీ పూర్తి చేసుకున్న మరియు డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పీజీలో ప్రవేశానికి నిర్వహించనున్న పీజీ గెట్ ఎంట్రెన్స్ కు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పీజీ గెట్ కు దరఖాస్తు చేసుకునే విషయంలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే తగు సూచనల కోసం తమను సంప్రదించవచ్చని సూచించారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎం.కామ్, ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఈ నెంబర్లలో ఎం కామ్ కొరకు 9959269975, ఎం ఏ ఇంగ్లీష్ కొరకు 9491560015, ఎంఏ పొలిటికల్ సైన్స్ కొరకు 7780418194 తమకు ఫోన్ చేసి సలహాలు, సూచనలు పొందవచ్చని కళాశాల ప్రిన్సిపల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ పేర్కొన్నారు.



## ప్రజల ఆకాంక్షకు బాసటగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

లింగందన గ్రామంలోని పోచమ్మ గుడి నిర్మాణానికి ?1 లక్ష విరాళం
షాద్ నగర్, జూన్ 21 (ప్రజా గొంతుక. రాజమోని. రవీందర్ గౌడ్)

కేశంపేట మండలంలోని లింగందన గ్రామంలో పోచమ్మ గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామస్తుల కోరిక మేరకు ఆలయ నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూర్చే క్రమంలో, రాష్ట్ర శాసన మండలి సభ్యుడు నవీన్ కుమార్ రెడ్డి ముందుకొచ్చారు. గ్రామాన్ని సందర్శించిన ఆయన, ప్రజల ఎదురు చూపులకు ముగింపు పలుకుతూ ఆలయ నిర్మాణానికి రూ.1 లక్ష విరాళాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ పోచమ్మ దేవాలయం నిర్మాణం, భక్తుల తపనను నేను గౌరవిస్తున్నాను. ఇది కేవలం దేవాలయం కాదు గ్రామ సంప్రదాయానికి, మన విలువలకు నిలువెత్తు చిహ్నం.నా తరఫున ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందిస్తున్నాను. భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమం కోసం నేను ఎప్పుడూ ముందుంటాను" అని అన్నారు.ఈ సమాచారం వినగానే గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.క్రిష్ణయ్య, రామస్వామి, బాలస్వామి, మల్లేష్, జంగయ్య ఇస్తారి, నాగరాజు తదితరులు మాట్లాడుతూ ఎన్నేళ్లుగా మా ఊరికి ఓ ఆలయం అవసరం అనిపించింది. ఇప్పుడు అది నెరవేరుతోంది. గ్రామం మొత్తానికి ఇది పండుగే. మేము అడిగిన వెంటనే స్పందించిన ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు", అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ శేఖర్, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి, పాపిరెడ్డిగూడ మాజీ ఎంపీటీసీ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నల్లగొండ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఆరుగురు ఏఎస్ఐలకుఎస్ఐలుగాపదోన్నతి.

పోలీస్ శాఖ గౌరవాన్ని పెంచే విదంగా పనిచేయాలి...... జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా బ్యూరో :జూన్: 27

నల్లగొండ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఆరుగురు ఏఎస్ఐ లకు ఎస్ఐ లుగా పదోన్నతి,పదోన్నతి పొందిన ఎస్.ఐలకు పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ పోలీస్ శాఖ పై ప్రజల్లో నమ్మకం పెరిగే విధంగా పని చేయాలని జిల్లా ఎస్పీ, సూచించారు.ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఆరుగురు ఏఎస్ఐ లకు,ఎస్.ఐలుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా ఎస్పీ,స్టార్ లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యస్.పి ,మాట్లాడుతూ పదోన్నతితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని,పోలీసు స్టేషనుకు వచ్చే పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడుతూ సమస్యను పరిష్కరించే దిశగా పని చేస్తూ తమకు అప్పగించిన విధులను క్రమ శిక్షణతో బాధ్యతతో పని చేయాలని అన్నారు.అప్పుడే పోలీస్ శాఖకు గౌరవం వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు సంఘం అధ్యక్షుడు జయ రాజు పదోన్నతి పొందిన ఎస్.ఐ లు తదితరులున్నారు.



## కొయ్యలగూడెం లో సిసి రోడ్ల శంకుస్థాపన

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్


చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సౌజన్యంతో గ్రామంలో శ్రీకృష్ణ గీతా మందిరం ప్రాంతంలో సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య తంగడపల్లి మాజీ కౌన్సిలర్ అంతటి బాలరాజు గౌడ్ మండల నాయకులు చామకూర యాదయ్య గోషిక రవి గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేశం కొయ్యలగూడెం కాంగ్రెస్ కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్ గుర్రం మోహన్ రెడ్డి కొలను మధుసూదన్ జెల్ల పద్మ ఎర్రగుంట నరసింహ గుర్రం రాఘవేంద్ర ఏల మురళి గుర్రం సత్తి రెడ్డి నారాయణ భాస్కర్ పొట్ట బత్తిని పురుషోత్తం రాసాల నరసింహ తదితరులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్, (జూన్ 27)సూర్యాపేట:




పూర్వ విద్యార్థులు మంచానికే పరిమితమైన తమ మిత్రురాలికి శుక్రవారం ఆర్థిక సహాయం అందించారు. మునగాల మండలం, నరసింహుల గూడెం జడ్పీహెచ్ఎస్ లో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు తమ మిత్రురాలు మోతే మండలం నామవరాని కి చెందిన గడ్డం సంధ్య గుండె ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యారని తెలుసుకొని 41 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి బాసటగా నిలిచారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మా తోని విద్యనభ్యాసించిన విద్యార్థిని, విద్యార్థులకు ఏ విధమైన ఆపద వచ్చిన ఇదేవిధంగా సహాయం చేస్తూ ముందుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎస్.కె నాగుల్ మీరా, సతీష్, రాచకొండ లక్ష్మీనారాయణ, వీరబాబు, మధుసూదన్, రఫీ, ఉప్పలాచారి, సరిత,నాగమణి, ఉపేంద్ర, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



### బంగారు మైసమ్మ

## వార్షికోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని డి.పోచంపల్లి మున్సిపాలిటీ, సారెగూడెంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్. శ్రీ శ్రీ బంగారు మైసమ్మ దేవస్థానం 6వ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాసరెడ్డి, డి.పోచంపల్లి మాజీ కౌన్సిలర్ యం.రాము గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నాగరాజు, సదానందం, యాదగిరి, మచ్చంధర్ రావు, కొల్తూరు మల్లేష్, శంకర్, రాజు, కె శ్రీశైలం, లక్ష్మీనారాయణ లు తదితరులు పాల్గొన్నారు..

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం28 జూన్ 2025

# రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

-46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



రైతు పక్షపాది కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమం ధ్యేయంగా కృషి చేస్తుందని 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్ అన్నారు. అయన మడికొండ లో మీడియాతో మాట్లాడారు ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు వస్కుల శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక ఉంతంత మాత్రంగా ఉన్న తెలంగాణ ప్రభుత్వంలో తొమ్మిది రోజుల్లో 70 లక్షలు రైతుల ఖాతాల్లో 9వేల కోట్ల జమ చేసి రైతులకు పంట పెట్టుబడి సహాయం ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కు కృతజ్ఞతలు తెలిపారు.

# వికలాంగుల్లో అపార ప్రతిభ

హక్కుల సాధన కోసం కలిసికట్టుగా పోరాటం చేయాలి హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు

షాద్ నగర్ జూన్ 27(ప్రజా గొంతుక)




హైదరాబాద్ వికలాంగుల్లో తక్కువతనం లేదని, వారి ప్రతిభ, పట్టుదల సకలాంగులకు స్ఫూర్తిగా నిలుస్తుందని రాష్ట్ర సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు అన్నారు. హెలెన్ కెల్లర్ 145వ జయంతిని పురస్కరించుకుని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ, హెలెన్ కెల్లర్ విద్యాసంస్థలు సంయుక్తంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ మద్దతు కల్పించింది. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన ముప్పైమంది వికలాంగ విద్యార్థులకు రామిజా బీ మెమోరియల్ అవార్డులు అందజేశారు. అనంతరం హెలెన్ కెల్లర్ విద్యార్థులు చేసిన నృత్యాలు, పాటలు, నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర సాంస్కృతిక సంస్థ చైర్మన్ మాట్లాడుతూ వికలాంగులు అభివృద్ధికి అర్హులని, వారికి సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమాజం వారికి అండగా నిలవాలని, రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి నిబద్ధంగా పనిచేస్తోందన్నారు. జాతీయ వేదిక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ యుద్ధాల వల్ల ప్రపంచం నాశనదిశగా సాగుతోందని, అధిక సంఖ్యలో వికలాంగులు పెరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని ప్రభుత్వం వికలాంగుల హక్కులను లాంఛనప్రాయంగా మార్చుతోందని విమర్శించారు. చూపు లేకపోయినా ప్రపంచ దేశాల్లో తిరిగిన అనుభవాన్ని వివరిస్తూ ం సమానత్వం సాధించడమే అసలైన విజయం అని స్పష్టం చేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ కోర్టు మాజీ న్యాయమూర్తి మాట్లాడుతూ వికలాంగులు విద్యతో ఎదగాల్సిన అవసరం ఉందని, హెలెన్ కెల్లర్ సంస్థలు చేస్తున్న సేవ అభినందనీయమన్నారు. ప్రభుత్వాలు వికలాంగుల పట్ల ఉన్న వివక్షను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మూగ, చెవిటి, అంధుల కోసం విద్యాసంస్థలు లేవని, వీరి కోసం సైగల భాషను అభివృద్ధి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విద్యా హక్కు వికలాంగులకు దూరం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తసల్ప రాష్ట్ర అధ్యక్షుడు నాగేందర్, ప్రధాన కార్యదర్శి ఇమద్ ఖాన్, వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ అనురాధ, వేదిక గౌరవ అధ్యక్షురాలు వరమ్మ, కోశాధికారి వెంకటేష్, కార్యకర్తలు రాజు, స్వామి, కాషప్ప, ఉపేందర్, గంగాధర్, యశోద, హెలెన్ కెల్లర్ ప్రిన్సిపాల్ అర్ముగం తదితరులు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా నుంచి హాజరైన ఆశన్న గారి బుజంగా రెడ్డి మాట్లాడుతూ వికలాంగులు దయకు కాదు, హక్కులకు అర్హులన్నారు. వారిని అభ్యుదయ బాటలో నడిపించేందుకు సమాజం చేయూతనివ్వాలన్నారు. ఆశన్నగారి భుజంగ రెడ్డి మాట్లాడుతూ వికలాంగుల ప్రతిభను గుర్తించి వారికి అన్ని రంగాల్లో ప్రోత్సాహం ఇవ్వాలని, వీరి సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని కోరారు.

# జగములేలే జగన్నాథ రథయాత్ర

-ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పటాన్చెరు జూన్ 27,







పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ జగన్నాథ స్వామి దేవాలయంలో జగన్నాథ రథయాత్ర ఉత్సవాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టి నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ స్వామి వారి దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్నాథ రథయాత్ర భారతీయ సాంస్కృతిక విలువలు మరియు భక్తి సంప్రదాయాలకు ప్రతీక. ఇది సమానత్వం, సామరస్యానికి నిలువెత్తు ఉదాహరణ. అన్ని వర్గాల ప్రజలు సమష్టిగా పాల్గొనడం ఈ ఉత్సవానికి ప్రత్యేకత. ఇలాంటి ఉత్సవాలు సమాజంలో ఐక్యతకు, సాన్నిహిత్యానికి మార్గదర్శకంగా నిలుస్తాయి అని పేర్కొన్నారు.




# భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహేశ్వరం, కందుకూరు 12వ మండల మహాసభ

రంగారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం లో కేంద్రంలో ఎస్విజే కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు , మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్, సిపిఐ సీనియర్ నాయకులు పల్నాటి యాదయ్య, బాలాపూర్ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ముఖ్య అతిథులకు హాజరయ్యారు. మహేశ్వరం మండలం నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగింది. మండల కార్యదర్శి పి. దేవేందర్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి డి.బ్రహ్మచారి 21 మంది కౌన్సిల్ సభ్యులు 9 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నిక కావడం జరిగింది. కందుకూరు మండలం నూతన కమిటీ కే.రాజు కందుకూరు మండల కార్యదర్శి 9 మంది కౌన్సిల్ సభ్యులు,5 మంది కార్యవర్గ సభ్యులు ఎన్నిక చేయడం జరిగింది. కొత్తగా ఎన్నికైన మహేశ్వరం కందుకూరు కార్యదర్శిలకు మహేశ్వరం నియోజకవర్గ కమిటీ కార్యదర్శి బి దత్తు నాయక్ విప్లవ శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది.



# పర్ణశాల రామయ్య కు ప్రత్యేక అభిషేకములు

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచల శ్రీరామ దివ్య క్షేత్రానికి అనుసంధానమైన పవిత్ర పుణ్యక్షేత్రం పర్ణశాల లో కొలువైయున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి శుక్రవారం పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు, పునర్వసు కళ్యాణ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పవిత్ర గోదావరి నదీ జలాలను వేదమంత్రోచ్ఛరణలు నడుమ అర్చక స్వాములు తీర్థ బిందెలతో తీసుకొని వచ్చి, పంచామృతములతో.. సీతా లక్ష్మణ సమేత రామచంద్ర మహాప్రభువులకు విశేష అభిషేకములు తిరుమంజనం కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం పునర్వసు నక్షత్ర కళ్యాణ మహోత్సవమును అర్చక స్వాములు సాంప్రదాయ బద్ధంగాఅంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, మాంగల్య ధారణ, అనంతరం కల్యాణ తలంబ్రాల ఘట్టములను వేద పండితులు వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమాన్ని వీక్షించిన భక్తుల జైశ్రీరామ్ నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మొత్తం మార్మోగిపోయింది. అనంతరం స్వామివారి కల్యాణ తలంబ్రాలను ప్రసాదాన్ని భక్తులకు ఉచితంగా అందజేశారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు స్వామివారికి, అమ్మవారికి కట్న కానుకలు సమర్పించగా 25,534 రూపాయలు కట్న కానుకలుగా వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్చార్జి అనిల్ కుమార్, ఆలయ ముఖ్య అర్చకులు, మదన మోహనాచార్యులు, భార్గవాచార్యులు, వెంకటాచార్యులు, భారద్వాజాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం కి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్‌పార్టీనాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ మధిర పట్టణంలో 30 పడకల ఆసుపత్రిని 100 పడకలుగా మార్చడం కోసం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయుల మల్లు భట్టి విక్రమార్కగత ప్రభుత్వంలో అసెంబ్లీలో మధిర హాస్పిటల్ గురించి ప్రస్తావించి వంద పడకల హాస్పిటల్ గా మార్చాలని పట్టుబట్టి 34 కోట్ల రూపాయల నిధులతో వంద పడకల ఆసుపత్రి నిర్మించడం జరిగింది కానీ నిధులు సరిపోక అసంపూర్తిగా మిగిలిపోయిన 100 పడకల హాస్పిటల్ లో మౌలిక వసతుల కోసం అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలు కోసం ఈరోజు నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినారు. వెంటనే మదిర పట్టణం లోని వంద పడకల హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య పరికరాలు, వైద్య సిబ్బంది, మౌలిక వసతులు ఏర్పాటు కోసం ఈ నిధులతో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా, వైద్యం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగా మధిర వంద పడకల హాస్పిటల్ కోసం నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన మల్లు భట్టి విక్రమార్క కి మధిర మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, బొమ్మ కంటి హరిబాబు, నిడమనూరు వంశీకృష్ణ ఆధురి శీను, రామారావు ఎండి రహీం, ఓబుల్ లక్ష్మారెడ్డి బొల్లెపోగు సత్యానందం మొదలగువారు పాల్గొన్నారు.



# ప్రారంభమైన పాలిసెట్ కౌన్సిలింగ్

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 27(ప్రజా గొంతుక)

గద్వాల్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ లో నేటి నుండి పాలిసెట్ కౌన్సెలింగ్ ప్రారంభం అయింది. 2025 జూన్ 28 మరియు 29 తేదీలలో కూడా కౌన్సిలింగ్ కొనసాగుతుంది. పాలీసెట్-2025 లో ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ స్లాట్ బుక్ చేసుకుని సర్టిఫికేట్ వెరిఫికేషన్/ఆప్షన్లకు హాజరు కావచ్చనీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓ సత్తయ్యకు వీడ్కోలు

ప్రజా గొంతుక న్యూస్నూతనంగా వచ్చిన ఎంపిడిఓ శ్రీనివాస్ కు సన్మానం




సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం ఎంపిడిఓ గా విధులు నిర్వర్తిస్తున్న సత్తయ్య ను ఇటీవల బదిలీపై కొండాపూర్ కి వెళ్లగా ఎంపిడిఓ సత్యాయకి మండలంలోని అధికారులు పాత్రికేయులు పూలమాల, శాలువాతో సన్మానించి వీడ్కోలు పలికారు అదే విధంగా నూతనంగా బదిలీ అయి కంగ్టి మండల ఎంపిడిఓ బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులు నీ ఎమ్మార్వో మండల అధికారులు, పాత్రికేయులు పూలమాల, శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు , మండల పాత్రికేయులు ప్రభుత్వ ఆసుపత్రి అధికారులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఫెయిల్ అయిన వాటికి నష్టపరిహారం చెల్లించాల్సిందే..

**చట్ట ప్రకారం జీవోటి ఫలితాలలో పూర్తి బాధ్యత కంపెనీలదే. రైతుకు సకాలంలో పేమెంట్ చెల్లించాలి. విత్తనపత్తి రైతుల సమస్యలు పరిష్కారం కాకపోతే.త్వరలో పెద్ద ఎత్తున రాష్ట్ర రాజధానికి పాదయాత్ర జిల్లా కలెక్టర్ కు ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ వినతి పత్రం అందజేత జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 27(ప్రజా గొంతుక)**



జోగులాంబ గద్వాల జిల్లాలో సాగు చేస్తున్న సీడ్ పత్తి రైతులకు ఫెయిల్ అయిన వాటికి పూర్తి నష్టపరిహారం చెల్లించాల్సిందేనని అలాగే చట్ట ప్రకారం జీవోటి ఫలితాలలో కంపెనీలే పూర్తి బాధ్యత వహించాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజోగులాంబ గద్వాల జిల్లాలో సీడ్ పత్తిని సాగు చేస్తున్న రైతులపై అనేక రకాలుగా కంపెనీలు మరియు సీడ్ ఆర్గనైజర్లు పెద్ద ఎత్తున దోపిడీ చేస్తున్నారని, ఫెయిల్ అయిన వాటికి నష్టపరిహారం చెల్లించి, చట్ట ప్రకారం జీవోటి ఫలితాల పూర్తి బాధ్యత కంపెనీలే భరించాలని డిమాండ్ చేశారు. విత్తనపత్తి గత సంవత్సరం పంటకు ఇప్పటిదాకా రైతులకు పేమెంట్ చెల్లించకుండా రైతులను నిండా ముంచుతున్నారని, దశాబ్దాలుగా విత్తనపత్తిని సాగు చేస్తున్న రైతులపై నానాటికీ మధ్య దళారుల దోపిడీ పెరుగుతోందని, ఈ దోపిడీని వలన రైతు అనేక రకాలుగా నష్టానికి గురై మోసపోతున్నారని తెలిపారు. రైతులకు,కూలీలకు ఉపాధి కల్పిస్తున్నామని భ్రమలో ఆర్గనైజర్లు అపోహలు సృష్టిస్తున్నారే తప్పా వాస్తవానికి ఆర్గనైజర్లు మాత్రం కోట్లకు పడగలెత్తారని, రైతులకు జీవోటి ఫలితాలలో ఫెయిల్ కాకున్నా అయినట్లు నిర్ధారించి, రైతులకు అప్పులను చూపుతూ దౌర్జన్యంగా వారి భూములను ఆక్రమించుకుంటున్నారని అన్నారు. ఫెయిల్ అయిన జాబితాలో వ్యవసాయ శాఖ కు కేవలం ఒక వారంలోపే కంపెనీలు మరియు ఆర్గనైజర్లు కుమ్మక్కై మరి కొంతమంది రైతుల పేర్లను చేర్చడం ఏమిటని ఆరోపించారు. గత సంవత్సరాల నుండి ఇప్పటివరకు పంట ఇచ్చి ఆరు నెలలు కావస్తున్నా, ఇప్పటిదాకా పేమెంట్ చేయకుండా నీరుగారుస్తున్నారని తెలిపారు. కొత్త విత్తన చట్టంలో రైతుకు భద్రత కల్పించాలని, పెట్టుబడి సాయంగా లక్ష రూపాయలు వడ్డీ లేని డబ్బులను రైతుకు అందజేయాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా నుండి విత్తనపత్తి కంపెనీలు వేరే ప్రాంతానికి తరలిపోతాయని రైతులకు ఆర్గనైజర్ అపోహాలు సృష్టిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ఈ విషయంపై రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రాంతంలో మాత్రమే విత్తన పత్తి నాణ్యతతో వస్తుందని అన్నారు. విత్తన పత్తి రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఆయా కంపెనీలు మరియు ఆర్గనైజర్లు రైతులకు న్యాయం చేయకపోతే త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసేలా రైతులందరితో కలిసి నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గద్వాల నుండి హైదరాబాద్ కు పాదయాత్ర చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు వెంకట్రాములు, జమ్మన్న,గద్వాల మండల నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్, గట్టు మల్దకల్ మండల అధ్యక్షులు బలరాం నాయుడు,విష్ణు,నాయకులు మునెప్ప, దయాకర్,గోపాల్,అమరేష్,దొడ్డన్న, సురేష్, గోపాల్, ఆశన్న, భంగి పరుష,కృష్ణ, సామియేల్, తదితరులు పాల్గొన్నారు.

# నీతి ఆయోగ్ డెల్టా ర్యాంకింగ్‌విడుదల

జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు బ్లాక్ దేశవ్యాప్తంగా 5వ స్థానం, జోన్-3లో 2వ స్థానం సాధించిన ఘనత
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 27(ప్రజా గొంతుక)



నీతి ఆయోగ్ తాజాగా విడుదల చేసిన ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ (ఏబీపీ) 2024%-%25 (జనవరి %-% మార్చి 2025) %ు%4 డెల్టా ర్యాంకింగ్ లో గట్టు బ్లాక్ దేశవ్యాప్తంగా 500 బ్లాక్‌లలో 5వ స్థానం, జోన్ 3లో 2వ స్థానం (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలు కలిపిన జోన్) సాధించిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ శుక్రవారం ఒకప్రకటనలో తెలియజేశారు. ఈ ప్రగతికి గుర్తింపుగా, త్వరలో నీతి ఆయోగ్ తరఫున గట్టు బ్లాక్‌కు ఒక కోటి రూపాయల పురస్కారం అందజేయ బడుతుందని తెలిపారు.

ఈ ర్యాంకింగ్ నీతి ఆయోగ్ నిర్వహించిన వర్చువల్ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 500 ఆస్పిరేషనల్ బ్లాక్‌లు పాల్గొన్న సందర్భంలో ప్రకటించబడిందని అన్నారు. ఈ సందర్భంగా నీతి ఆయోగ్ ప్రధాన కార్యాలయంలో ప్రారంభమైన 'వాల్ ఆఫ్ ఫేమ్' లో టాప్ ర్యాంక్ సాధించిన బ్లాక్‌ల విజయ గాథలు ప్రదర్శించబడతాయి. ఇది ఆస్పిరేషనల్ బ్లాక్స్ మరియు డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్‌లు దేశాన్ని వికసిత భారత్ 2047 లక్ష్యం వైపు నడిపించేందుకు ఎలా పని చేస్తున్నాయో చూపిస్తుందని అన్నారు.ఈ ర్యాంకింగ్‌ను 5 ప్రధాన అంశాలకుగాను ఉన్న 39 కీలక పనితీరు సూచికలు (కేపీఐఎస్) ఆధారంగా నిర్ణయించబడింది:ఆరోగ్యం మరియు పోషణ, విద్య, వ్యవసాయం మరియు అనుబంధ సేవలు, ప్రాథమిక మౌలిక సదుపాయాలు, సామాజిక అభివృద్ధి2024 అక్టోబర్%-%డిసెంబరు త్రైమాసికం నుండి 2025 జనవరి%-%మార్చి త్రైమాసికం మధ్యలో ఘట్టు బ్లాక్ యొక్క కంపోజిట్ స్కోర్ 61.24 నుండి 69.43కు పెరిగి, 8.19% అభివృద్ధిని నమోదు చేసింది అని వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ గట్టు మండలం అధికారులు, విభాగాధిపతులు, ఫ్రంట్ లైన్ వర్కర్లను అభినందిస్తూ %-% "ఇది అందరి సమిష్టి కృషి ఫలితంగా సాధ్యమైందని, 100% కెపిఐ లక్ష్య సాధనకు అందరూ అంకితభావంతో పని చేస్తున్నారని కొనియాడారు.

# మృతుడి కి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూన్ 27 :




హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రానికి చెందిన మామిడి త్రిశూల్ గురువారం మరణించగా విషయం తెలుసుకున్న శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి త్రిశూల్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూబాధిత కుటుంబ సభ్యులను తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు ఈ కార్యక్రమంలో వారి వెంట రాంశెట్టి లక్ష్మారెడ్డి, మారెపెల్లి నందం, మారెపెల్లి మోహన్, మేకల వెంకటేశ్వర్లు, గాదె రాజేందర్, సొల్ల కిష్టయ్య, దైనంపల్లి కరుణ్ బాబు, రంగు మహేందర్,నర్ర రాజు,కుతాటి రమేష్,దాసి శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిప్పకూడు తిన్న వాళ్లే చంద్రబాబుపై జాతిపితలాఉపదేశాలా?

**తీహార్ శిక్షానుభవించిన కవితకు చంద్రబాబు విమర్శించే హక్కుందా? టీడీపీ నేత బక్కని నర్సింలు ప్రశ్న షాద్‌నగర్, జూన్ 27(ప్రజా గొంతుక)**




తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఘాటు విమర్శలు చేశారు. గోదావరి వరద నీటిని సమర్థంగా వినియోగించి రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు ఏర్పాటవుతున్న పోలవరం%-%బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ గురించి మాట్లాడే అర్హత కవితకు లేదని వ్యాఖ్యానించారు."తీహార్ జైలు అనుభవం మరవకముందే నీతులు చెబుతున్నారు""లిక్కర్ స్కాంలో చిక్కుకుని తీహార్ జైలులో నెలల తరబడి శిక్ష అనుభవించిన వ్యక్తి, దేశంలోని పరిపాలనా నిపుణుడిగా పేరొందిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని విమర్శించడం హాస్యాస్పదంగా ఉంది" అని నర్సింలు విమర్శించారు. బనకచర్ల వ్యవహారంపై కవిత చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవివేకపూరితమైనవని, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నంగా అభివర్ణించారు."పాలన రుచి తెలీని వాళ్లకు బిర్యానీ రుచి బాగా తెలుసు!""బిర్యానీ, రొయ్యల పులుసుల గురించి మాట్లాడే ముందు... పాలనలో మీరు, మీ కుటుంబం ఏం చేశారో చూస్తే సరిపోతుంది. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఫార్ములా రేస్‌లను ప్రోత్సహించిన పాలన మీద మాట్లాడకుండానే బిర్యానీ సెటైర్లు వేయడం ఎంతవరకు సరైనది?" అని నర్సింలు కవితను నిలదీశారు."మీ కుటుంబమే చిచ్చుపెట్టింది","లిక్కర్ స్కాంలో తెలంగాణ పేరు మసకబారింది. కేసీఆర్ పాలన కాళేశ్వరం నుంచి డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వరకు అవినీతితో నిండిపోయింది. మీ కుటుంబమే రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచింది. ఇంకా ఏమి మాట్లాడతారు?" అని ప్రశ్నించారు.రావడం తినడం.. మరచిపోవడం... ఇదే వారి శైలి!"రాయలసీమను 'రతనాలసీమ'గా మారుస్తామన్నది ఎవరు? మీ తండ్రే. అదే సమయంలో ఆంధ్రాలో రోజా ఇంటికి వెళ్లి చాపల పులుసు తినటం ఎవరు మరిచిపోతారు? కానీ ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయ విమర్శలు చేయడం వెనుక అసలు ఉద్దేశం ఏంటి?" అని నర్సింలు సూటిగా ప్రశ్నించారు. తెలుగుదేశం ఇచ్చిన పాఠాలతోనే మీరు ఎదిగారు."తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పాఠాల వలననే మొదట కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. ఇప్పుడు అదే పార్టీ ఆశయాలతో రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. కానీ మీరు పుట్టిన కుళ్ళిన కుటుంబ పాలన వల్ల ప్రజలు విసిగిపోయారు. ఇప్పుడు చంద్రబాబును విమర్శించడం విందుకే వేషం ధరించడం లాంటిది" అని విమర్శించారు.స్పష్టమైన రాజకీయ కుట్ర,బనకచర్ల ప్రాజెక్టుపై స్పందించకుండా, దానిపై సరైన చర్చ జరగకుండా బిఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని నర్సింలు ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రాజెక్టుపై సమాలోచనలు కేంద్ర జలవనరుల శాఖతో పాటు న్యాయస్థానాల్లోనూ జరుగుతున్నాయి. కానీ వీటన్నింటిని పక్కన పెట్టి రాజకీయ విమర్శలు చేయడం అనైతికం" అని తేల్చిచెప్పారు.కదలని బొమ్మకు కవితలు చెప్పినా మారదు,రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను పట్టించుకోకుండా, దుష్ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం ప్రమాదకరం. దీనివల్ల రాష్ట్రాల మధ్య మైత్రి దెబ్బతింటుంది. ముఖ్యంగా వ్యవస్థాపక పాలకులపై వ్యక్తిగత స్థాయిలో దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి అవమానం" అని హెచ్చరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం28 జూన్ 2025



### పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు గా

## 3వ సారి ఎన్నికైన కంకల కృష్ణ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం  కొయ్యలగూడెం పాల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో శు క్రవారం రోజు  జరిగినటువంటి ఎన్నికలలో కంకల కృష్ణ  3వ సారి ఘనవిజయం సాధిచారు.సంఘం నూతన అధ్యక్షలు కంకల కృష్ణ మాట్లాడుతూ నన్ను మళ్ళీ అధ్యక్షుని పదవి ఎన్నికలలో గెలిపించిన మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే 3వ సారి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు చాలా సంతోష ఉన్నాదని,సంఘం అభివృద్ధి కోసం పాల ఉత్పత్తి దారుల శ్రేయస్సు కోసం నా శక్తి మేరకు కృషి చేస్తానని  తెలియజేయడం జరిగింది.



## భద్రత నియమాలు పాటించండి


## .. ప్రమాదాలు నివారించండి

రంగారెడ్డి చీఫ్ ఇంజనీర్ పాండ్య

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీలో విద్యుత్ వారోత్సో వాలు భాగంగా తుక్కుగూడ లోని లక్ష్మి గార్డెన్ లో మామిడిపల్లి సబ్ డివిజన్  మీటింగ్ కి రంగారెడ్డి జోన్ సిఈ  పాండ్య , రాజేంద్రనగర్ ఎస్ఈ  శ్రీరామ్ మోహన్, కందుకూరు డిఈ గోపాల కృష్ణ , లైన్స్ డిఈ , కన్స్ట్రక్షన్ డి ఈ, ఏడిఈ మామిడి పల్లి శంకర్ , మహేశ్వరం ఏ ఈ, కందుకూరు ఏ ఈ, పహాడిషరీఫ్ ఏ ఈ, బాలాపూర్  ఏ ఈ  మామిడిపల్లి సిబ్బంది పాల్గొన్నారు





## కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను

## కలిసిన బీజేపీ నాయకులు

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల బీజేపీ అధ్యక్షులు గుడాల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ మండల ముఖ్య నాయకులుతెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్,వీరేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.వీరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ముదిరాజ్ సంఘ ప్రధాన కార్యదర్శి దేశమోని మాణిక్యం,ముదిరాజ్ సంఘ రాష్ట్ర నాయకులు ముకుంద నాగేశ్వరరావు,బిజెపి ముదిరాజ్ యువజన నాయకులు శ్రీశైలం, బాబు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు ఎన్ని అంతస్థులు?

నిర్మాణం ఎన్ని అంతస్థులు? ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ గండిమైసమ్మ లో ఆగని అక్రమ నిర్మాణాలుపత్తాలేని టౌన్ దుండిగల్ మున్సిపల్ ప్లానింగ్ విభాగంఅధికారుల అండదండలతో భారీ భవనాలుముడుపులు ముట్టజెప్పి అంతస్తులపై అంతస్తులు.మున్సిపల్ చట్టాన్ని తుంగలో తొక్కి కట్టడాలుఅనుమతులకు విరుద్ధంగా కమర్షియల్ నిర్మాణాలుప్రభుత్వ ఆదాయంతో సంబంధం లేకుండా  పర్సనల్ ఆదాయం ముఖ్యమని అధికారులు అనుకోవడం వలన అడ్డగోలు అంతస్తులుమున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపైచర్యలు తీసుకోకుండా ఇలాంటి నిర్మాణాలకు ప్రోత్సహిస్తే  అధికారులు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. లేకుంటే ఉద్యోగాలు ఊడిపోకుండా చూసుకోవాలి.తప్పు చేస్తే తప్పించుకోలేరు ఎవరైనా అధికారులు మన వాళ్లయితే ఏమైనా చేసుకోవచ్చు అంటే ఎప్పటికైనా  ఏమైనా  జరగొచ్చు.మున్సిపల్ అధికారుల అండదండలతో  దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మలో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. సర్వే నెంబర్ 168 ప్రోహిబిటెడ్ ల్యాండ్ లో ఓ వ్యక్తి హాస్టల్ పేరుతో ఎలాంటి అనుమతి లేకుండా దర్జాగా 6 అంతస్థులు పేక మేడ  నిర్మాణమే నిదర్శనం అని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతులకు విరుద్ధంగా అంతస్తులపై అంతస్తులు నిర్మిస్తుంటే అటువైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి అధికారుల పరోక్ష సహకారంతో స్థానిక ప్రజాప్రతినిధి ప్రోత్భలంతో  ఈ నిర్మాణం చేపట్టినట్లుగా స్థానికంగా చెబుతున్నారు. ఓ వైపు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేస్తే దుండిగల్ అధికారులు మాత్రం అక్రమ నిర్మాణదారులను ప్రోత్సహిస్తూ తమ ఆదాయం ఆస్తులను కూడబెట్టుకుంటున్నట్లుగా ఉందనే వాదనలు వెలువుడుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై హైకోర్టు సైతం చర్యలు తీసుకోవాలని సూచనలు చేసినా కూడా దుండిగల్ అధికారులు మాత్రం అటువంటి చర్యలు తీసుకోడానికి ఏ మాత్రం ముందుకు రాకపోవడం అనుమానాలకు బలాన్ని చేకూరుస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దుండిగల్ గండిమైసమ్మలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ మండలి సభ్యులుగా  గూడూరు లెనిన్



ప్రజా గొంతుక జనగామ/ జూన్ 27:- ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే ) అనుబంధ యూనియన్ అయిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ మెంబర్) జాతీయ మండలి సభ్యుడిగా జనగామ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్టు గూడూరు లెనిన్ ఎన్నికయ్యారు. ఇటీవల జనగామ జిల్లా కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ద్వితీయ మహాసభలో జరిగిన ఎన్నికల్లో  గూడూరు లెనిన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రజా సమస్యల పై తనదైన శైలిలో స్పందించే గూడూరు లెనిన్ పాలకుర్తి మండల కేంద్రానికి చెందినవాడు. ఉన్నత విద్యావంతుడు,కవి,రచయిత గా బహుభాషా కోవిదుడిగా పేరున్న లెనిన్ పాలకుర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా,  సేవ్ పాలకుర్తి ఫోరం వ్యవస్థాపక కార్యదర్శిగా, హిందీ భాష వికాస సమితి వ్యవస్థాపకుడిగా, సోమనాథ కళా పీఠం, స్టూడెంట్ ఫర్ సేవ, పలు సేవా, స్వఛరేద సంస్థలలో సభ్యులుగా వ్యవస్థాపక అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. టీడబ్ల్యూజే ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా పదవి చేపట్టడం పట్ల పలువురు జర్నలిస్టులు, మిత్రులు శ్రేయోభిలాషులు లెనిన్ కు అభినందనలు తెలియజేశారు.అనంతరం లెనిన్ కు నియామక పత్రం అందజేసి సన్మానించారు.  ఈ సందఠరేగా జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ టిడబ్ల్యుజేఎఫ్  సంస్థ ఐఎఫ్ డబ్ల్యూజే కు అనుబంధ సంస్థగా పనిచేస్తుందని, టిడబ్ల్యుజేఎఫ్ జాతీయ మండలి సభ్యులుగా ఎన్నికైన సభ్యులు ఐఎఫ్ డబ్ల్యూజే లో సభ్యులుగా కొనసాగుతారని తెలిపారు. అలీన ప్రపంచ దేశాలలో అతిపెద్ద జర్నలిస్ట్ సంస్థ  ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంస్థ అని ఈ సంస్థ 1950 లో న్యూ ఢిల్లీ లో స్థాపించబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ మండలి సభ్యుడు కుడితాడు బాబురావు, సమితి సభ్యులు గోపాల్, జనగామ జిల్లా అధ్యక్షులు నీల నరేష్ బాబు, ప్రధాన కార్యదర్శి క ృష?మూర్తి, సంయుక్త కార్యదర్శి చెరిపెల్లి అశోక్ మహర్షి, ఉపాధ్యక్షులు జానకీరామ్, మధు క ృష?, సభ్యులు భగీర్తి నరేష్, రంజిత్, నరసింగం తదితరులు పాల్గొన్నారు.



## పర్ణశాల రామయ్య కు వెండి కవచాలు బహుకరణ

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: పర్ణశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు జిల్లా వాస్తవ్యులు ఒగిలి సంతోష్ కుమార్ రెడ్డి సాహిత్య దంపతులు శుక్రవారం వెండి కవచాలను విరాళంగా అందజేశారు. 10.500 కేజీల వెండి, బంగారు కోటింగ్ తో తయారు చేయించిన ఈ వెండి కవచాల విలువ సుమారు 11 లక్షల రూపాయలతో తయారు చేయించామని దాతలు తెలిపారు. ఈ కవచాలను పర్ణశాల ఆలయ ఇంచార్జ్ అనిల్ కుమార్ కు అందజేయగా సంప్రోక్షణ కార్యక్రమాలను నిర్వహించి, పునర్వసు నక్షత్ర కళ్యాణం సందర్భంగా స్వామివారికి ఈ కవచాలను దాతల సమక్షంలో అలంకరించారు. అనంతరం దాతలు ఈ కవచాలను భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఈవో కార్యాలయంలో అప్పగించగా, అధికారిక నమోదు ప్రక్రియ అనంతరం తిరిగి పర్ణశాల స్వామివారికి అలంకరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పర్ణశాల ఆలయ ఇంచార్జ్ అనిల్ కుమార్ తెలిపారు.

## రాంబాల్ నాయక్, అక్రమ్‌లను పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

తండ్రి, సోదరుడు మృతి పట్ల సానుభూతి వ్యక్తం %-% కుటుంబాల సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్సీ

కేశంపేట, జూన్ 27(ప్రజా గొంతుక):





తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన బీఆర్ఎస్ నేతల వద్దకు వెళ్లి, స్వయంగా పరామర్శించారు. ఇటీవల మృతిచెందిన తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ/ఎస్టీ కమిషన్ సభ్యులు, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబాల్ నాయక్, తండ్రి మూడవత్ గోప్య నాయక్ మృతికి గాను, ఆయన నివాసమైన కేశంపేట మండలం పొడగుట్ట తండా గ్రామానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వెళ్లారు.ఈ సందర్భంగా రాంబాల్ నాయక్‌ను ఓదార్చి, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తమ కుటుంబం ఈ విషాదాన్ని తట్టుకోవాలని భగవంతుడిని కోరారు. రాజకీయ వ్యక్తిగా కాక, మానవతావాదిగా ఆయన చూపిన చలనం పలువురి మనసులను తాకింది.అదే తరహాలో, చౌదర్‌గూడ మండలం ఇంద్రానగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అక్రమ్ సోదరుడు ఖాజా పాషా అనారోగ్యంతో మృతి చెందడంతో, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అక్కడకు వెళ్లి భౌతిక కాయానికి నివాళులర్పించి, అక్రమ్ ను పరామర్శించారు.  శోకసంతప్త కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో జడ్పిటిసి తనయుడు రామకృష్ణ, మండల అధ్యక్షుడు ఆఫీస్, మాజీ సర్పంచ్ బాబురావు, తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాంచందర్, ఘనపూర్ నరసింహ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అందరూ కలిసి కుటుంబ సభ్యులకు మానసికంగా అండగా నిలిచారు.

## పెద్దపులి నాగారం గ్రామంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో వ్యవసాయం దండగ కాదు.. పండుగ వ్యవసాయం రైతాంగానికి 1,05,266 కోట్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రభుత్వంసీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు.. గణపురం రాజు ఆధ్వర్యంలో...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కలుగుదీరిన ఏడాది ఉన్నారా కాలంలోనే అన్నదాతల ఆత్మ గౌరవాన్ని రైతుల చెమట చుక్కలకి ప్రజా ప్రభుత్వం అందించిన భరోసాగా అభివర్తొమ్మిది రోజులలోనే 9 వేల కోట్ల రూపాయలను సుమారు 70 లక్షల పదకొండు వేల 984 మంది రైతుల ఖాతాల్లో జమ చేసినందుకుగాను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి పట్ల ఆశిస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పెద్దపులి నాగారం గ్రామంలో.. పాలాభిషేకం చేసిన అనంతరం రైతులకు మిఠాయిలు పంచుతూ రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమరియు పెద్దపులి నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం రాజు, ఈ యొక్క కార్యక్రమంలో.. ఇందిరమ్మ కమిటీ సభ్యులు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జులై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా చేయాలి.

కులాలుగా చైతన్యం కావాలి – సమూహంగా ఏకం కావాలి.ఎమ్మార్పీఎస్ ఉద్యమం అట్టడుగు వర్గాలకు కేంద్రబిందువు ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జీ బక్కని రవి మాదిగ. ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల పరిధిలోని పెండ్యాల గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, మాజీ అధ్యక్షుడు జంగన్న మాదిగ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న" బక్కని రవి మాదిగ" ఎమ్మార్పీఎస్ పెండ్యాల గ్రామ కమిటీ. గ్రామ అధ్యక్షులు: యాచారం గణేష్ మాదిగఉపాధ్యక్షులు:– రవీందర్ మాదిగ ప్రధాన కార్యదర్శి: జి.సురేష్ మాదిగ అధికార ప్రతినిధి: వై. రవీందర్ మాదిగ కార్యదర్శి:– శ్రీనివాస్ మాదిగప్రచార కార్యదర్శి: జంగయ్య మాదిగ ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీఅధ్యక్షులు :– విశ్వ తేజ మాదిగ ఉపాధ్యక్షులు:– వై.శివకుమార్ మాదిగ ఎంఎస్ పి కమిటీఅధ్యక్షులు:– వై . నరసింహ మాదిగ ఉపాధ్యక్షులు: నర్సింగ్ రావు మాదిగ అధికార ప్రతినిధి: నర్సింహ కార్యదర్శి: వై. ముత్యం ఎం ఈ ఎఫ్ గ్రామ కమిటీ అధ్యక్షులు: టి.దర్శన్ మాదిగ ఉప అధ్యక్షులు: టి. సురేష్ మాదిగ అధికార ప్రతినిధి:టి. రమేష్ మాదిగ మరియు అనుబంధ విభాగాల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొత్తగూడెం సామయ్య మాదిగ, తొంట రవి మాదిగ, కొత్తగూడెం జగన్ మాదిగ, యాచారం దశరథ మాదిగ, తొంట సురేష్ మాదిగ, యాచారం జంగయ్య మాదిగ, నందిగామ శ్రీనివాస్ మాదిగ, యాచారం భాస్కర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంతింటి కల సాకారం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ ప్రజాగొంతుక,చౌడాపూర్:



ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదల సొంతింటి కల నేరవేరుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్ అన్నారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున మండల పరిధిలోని మల్కాపూర్,గుమ్మలమ్మ కుచ్చ తండా,లింగన్న పల్లి గ్రామ పంచాయతీలలో లబ్ధిదారులకు ఇండ్ల ప్రొసీడింగ్ లు అందజేసి,ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఇచ్చిన హామీకి కట్టుబడి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ప్రభుత్వం చొరవ చూపిందని,లబ్ధిదారులు నిబంధనల మేరకు నిర్మాణాలను చేపట్టి,బిల్లులు పొందాలని సూచించారు.మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు.ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,అధైర్యపడవద్దని అర్హులైన వారికీ ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ పార్టీ ది అని వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,గోపాల్,సలీం,పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్,ఆంజి,జనార్ధన్ రమేష్,ఇండ్ల లబ్ది దారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రోడ్ల పై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ల వాడకం నిషేదం...

– ఓదెల తహసీల్దార్ దిరజ్ కుమార్
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

రోడ్ల పై తిరిగే ట్రాక్టర్లు కేజీ వీల్స్ వాడకం నిషేదించామని, ఎవరు కూడా కేజీ వీల్స్ తో ట్రాక్టర్ల ను రోడ్లపై నడపరాదని ఓదెల మండల తాసిల్దార్ దిరజ్ కుమార్ శుక్రవారం పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు. కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని,గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని కలెక్టర్ తెలిపారు.రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ తో ప్రయాణిస్తూ దొరికితే మొదటిసారి 5000 రూపాయలు, రెండవసారి 10000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికిన వారికి 20 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని, తెలిపారు.రోడ్లపైకి వచ్చిన కేజీ వీల్స్ ను వెంటనే జరిమానా విధిస్తూ, సంబంధిత చట్టం కింద కేసులు నమోదు చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భాస్కర్, పోత్కపల్లి ఏ ఎస్ఐ వీరస్వామి, వివిధ గ్రామాల కార్యదర్శులు,ట్రాక్టర్ ఓనర్లు ,డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# సి.ఆర్.పి విధులను పకడ్బందీగా నిర్వహించాలి..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష– 3 రోజుల గైర్హాజరైన పిల్లల వివరాలు సేకరించి తల్లిదండ్రులను ఫాలో అప్ చేయాలి
– పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశం ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి– వారం లో ఒక రోజు పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



సి.ఆర్.పి విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత విద్యా శాఖ అధికారులు, సి.ఆర్.పిలతో విద్యా శాఖ వర్క్ అడ్జెస్ట్ మెంట్, పాఠశాలల నిర్వహణ పై సమీక్షించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయుల వర్క్ అడ్జెస్ట్ మెంట్ పారదర్శకంగా జరగాలని ఎటువంటి పైరవీలకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని, ఉన్నత పాఠశాలలో అన్ని సబ్జెక్టుల టీచర్లు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బడి బాట కార్యక్రమం ద్వారా పెరిగిన విద్యార్థుల సంఖ్య అనుగుణంగా అదనపు తరగతుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సి.ఆర్.పి). నిబంధనల ప్రకారం వారి విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సి.ఆర్.పి మూమెంట్ రిజిస్టర్, టూర్ డైరీ మేయింటేన్ చేయాలని అన్నారు. సి.ఆర్.పి లు ఇక నుంచి ప్రతి నెలా అడ్వాన్స్ టూర్ డైరీ తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి రోజు కాంప్లెక్స్ పరిధిలో ఏదైనా ఒక పాఠశాలలో ప్రేయర్ టైంలో పాల్గొన్నాలని అన్నారు. యూ.డి.ఐ.డి లలో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి ఎటువంటి తప్పుడు సమాచారం ఉండకుండా ఎప్పటికప్పుడు వివరాలను 24 గంటల్లో అప్ డేట్ చేయాలని కలెక్టర్ సి.ఆర్.పి లను ఆదేశించారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను సి.ఆర్.పి లు సంబంధిత ఏ.ఈ లను ఫాలో అప్ చేస్తూ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.పాఠశాలకు 3 రోజుల కంటే వరుసగా హాజరు కాని విద్యార్దుల జాబితా పాఠశాలల నుంచి తీసుకుంటూ, వారి తల్లి తండ్రులను ఫాలో అప్ చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, పంచాయతీ కార్యదర్శులతో సమయం చేస్తూ పేరెంట్ టీచర్స్ మీటింగ్ లో కనీసం 60 శాతం కంటే అధికంగా పేరెంట్స్ హాజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రభు తో పాఠశాలల్లోని విద్యార్థులకు ఎక్కడైనా పాఠ్యాంశాలు ఏకరూప దుస్తులు లోటు ఉంటే ఆ జాబితా అందించాలని అన్నారు. వారానికి ఒక రోజు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజన నాణ్యతను పరిశీలించాలని అన్నారు. మండల కేంద్రాల్లో ఉన్న భవిత కేంద్రాలను సైతం సి.ఆర్.పి లు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జి.సి.డి.ఓ కవిత, ఎస్.ఓ మల్లేష్, పీ.ఎం. షేక్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెంజర్లగ్రామకమిటీ అధ్యక్షుడిగా జంగయ్యకు బాధ్యతలు

గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సూచన బీఆర్ఎస్ నూతన అధ్యక్షుడికి ఘనసన్మానం కొత్తూరు, జూన్ 27(ప్రజా గొంతుక ప్రతినిధి):

పెంజర్ల గ్రామ బీఆర్ఎస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సంగుడం జంగయ్యను, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ,గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామ అభివృద్ధే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించుకోవాలి. కొత్త నాయకుడిగా ప్రజల్లో నమ్మకం కైవసం చేసుకోవడం ఎంతో కీలకం. పార్టీ పట్ల విశ్వాసంతో సేవ చేసే వారు ఎప్పుడూ ముందుకు వస్తారు,"అని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మాజీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య, మండల ఉపాధ్యక్షుడు దామోదర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వనం బాల్‌రాజ్, గ్రామ ఉపాధ్యక్షుడు రాములు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భీమయ్య, మాజీ వార్డ్ మెంబర్ పోచయ్య, మాజీ గ్రామ అధ్యక్షుడు మల్లయ్య, గ్రామ రైతు కోఆర్డినేటర్ శేఖర్, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.నూతన కమిటీ నాయకత్వంలో గ్రామ అభివృద్ధికి బీఆర్ఎస్ మరింత శ్రమించబోతున్నదని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# గ్రామ గ్రామాన సిపిఎం పార్టీ విశిష్టతను పెంచాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:



గ్రామ గ్రామాన సిపిఎం పార్టీ విశిష్టతను పెంచి, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచిలి రవికుమార్ అన్నారు. శుక్రవారం దుమ్ముగూడెం గ్రామంలో మండల సయి సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించిన ఆయన ఈ రాజకీయ శిక్షణా తరగతులలో పార్టీ శ్రేణులు పాల్గొని శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలపరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని, మండలంలో అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ప్రగల్లపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ కు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని భూమిలేని నిరుపేద కుటుంబాలకి ఇల్లు మంజూరు గాక లబోదిబో అంటున్నారని భూములు.ఉద్యోగాలు. ఉన్నవాళ్లకే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని తక్షణమే రీ సర్వే చేసి గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజలను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిక చేశారు ఎన్నో ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న ప్రగ్గాలపల్లిలిఫ్ట్ ఇరిగేషన్ కి తక్షణమే నిధులు కేటాఇంచాలని. సుమారు 45.గ్రామాలకు 10వేల ఎకరాలకు సాగునీరు అందించాలని ఆ ప్రాంత రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ రాజకీయ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా సిపిఎం మండల కార్యదర్శి వ్యవహరించారు. ఉదయం. 'మతం – మతోన్మాదం' క్లాస్ కొలగాని బ్రాహ్మచారి. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు. మధ్యాహ్నం.లికమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలి%వీదీ%.నర్సారెడ్డి క్లాస్ బోదించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శవర్గ సభ్యులు కోలగాని బ్రహ్మచారి. జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచిలి వంశీకృష్ణ. మర్మం చంద్రయ్య కోర్స. చిలకమ్మా. మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొల్లి సత్యనారాయణ. ఎలమంచిలి శీను బాబు. కొమరం చంటి. అలాగే ఖాదర్ బాబు.నాయకులు. మర్మం సమ్మక్క. కాకా కృష్ణ. సోడి రాంబాబు. ప్రసాద్. కల్లూరి వీరభద్రం. మాజీ సర్పంచులు మడే రాజేష్.తోడం తిరుపతిరావు. సోయం పార్వతి. అచ్చిరాజు దుమ్ముగూడెం శాఖ సభ్యులు బైరెడ్డి సతీష్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం28 జూన్ 2025




# నేడు మండల స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సన్నాక సమావేశం

**ముఖ్య అతిథులుగా పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పాల్గొంటారు.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్. ఆంజనేయులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల సహానాక సమావేశం నిర్వహించనున్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పరిగి శాసనసభ్యులు డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,రైతులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సన్నాహక సమావేశం మార్కెట్ యార్డ్ లో మధ్యాహ్నము 2 గంటలకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ కనకం మొగులయ్య,మాజీ ఎంపీపీ సత్య హరిచంద్ర,బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్,పాంబండ దేవాలయ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్,జోగు వెంకటయ్య గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి,మహేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగని ఎల్లయ్య,లాలు,కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌ను నిర్మూలించాలి...యువతను రక్షించడం మన సామాజిక బాధ్యత

**మత్తులో మునిగే జీవితం... నశించేది భవిష్యత్తు!తెలంగాణ అసైన్డ్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం**



మన దేశానికి నిజమైన సంపద ఏమిటంటే యువశక్తి. నేడు ఈ యువశక్తి పక్కదారి పట్టిపోతుండటంతో దేశ భవితవ్యమే ప్రశ్నార్థకం అయింది. నేటి యువత మత్తు పదార్థాల బానిసలుగా మారిపోతుండటం ఒక ఘోర విషాదం. డాన్స్ ఫ్లోర్లలో ప్రారంభమయ్యే ఈ మత్తు ప్రయాణం చివరకు జీవితాన్ని గల్లంతు చేస్తోంది.స్నేహితుల ఒత్తిడి, ఆనందం పేరుతో చిన్న చిన్న పదార్థాలను వాడటం ప్రారంభమవుతుంది. కానీ కొద్దికొద్దిగా అది అనుసంధానంగా మారుతుంది. తొలుత "టైమ్ పాస్", తర్వాత "డేలీ నిడ్", ఆ తరువాత "లైఫ్ డిపెండెంట్" స్థాయికి చేరుతుంది. ఆ దశలో వారికి కుటుంబం, చదువు, ఉద్యోగం, భవిష్యత్తు అన్నీ తిరస్కరించిన విషయాలవుతాయి.మత్తులో మునిగిన యువకుడు ఒక్కతనికే కాకుండా కుటుంబాన్ని కూడా చీకట్లో నెట్టేస్తాడు. తల్లిదండ్రుల కన్నీళ్లు, సమాజపు నిర్లక్ష్యం, జీవితంలో కలలన్నీ చిత్తవుతాయి. ఒకసారి ఈ దారి ఎక్కినవారిలో చాలా మంది తిరిగి బయటికివచ్చే అవకాశం ఉండదు.మత్తును నిర్మూలించాలి... ఇది ప్రభుత్వ బాధ్యత కాదు, మనందరిది.!అధికారులు, పోలీసు శాఖ, విద్యాసంస్థలు మాత్రమే కాకుండా ప్రతి ఇంట్లో, ప్రతి తల్లిదండ్రులో, ప్రతి గురువులో ఈ మత్తు వ్యతిరేక పోరాటం మొదలవాలి.పాఠశాల స్థాయిలో నుంచే డ్రగ్స్ పై అవగాహన కల్పించాలి.పిల్లల ఆచరణ, మాటలు, మిత్రుల పరిధిపై తల్లిదండ్రులు గమనించాలి.అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి.స్నేహితుల మద్దతుగా, ప్రోత్సాహంగా మత్తు నుంచి బయటపడే వారికి సహాయం చేయాలి.నువ్వు ఒక్కడిని కాపాడితే... ఒక కుటుంబాన్ని కాపాడినట్టే.యువత మత్తులో పడకుండా కాపాడే బాధ్యత మనందరిది. ఒక్క విద్యార్థిని మత్తులోంచి బయటపడేలా చేయగలిగితే, అది చీకట్లో దీపమై నిలుస్తుంది. మానసికంగా అణగారిపోయిన యువతకు ప్రేరణను ఇవ్వాలి. ఆటలు, సంగీతం, సేవా కార్యక్రమాలు, సాహిత్య ప్రవృత్తుల వైపు మళ్లించాలి.మన సమాజం కోసం, మన భవిష్యత్ తరం కోసం, మన దేశ రక్షణ కోసం డ్రగ్స్‌ను నిర్మూలించాలి.డ్రగ్స్ బారి నుండి యువతను రక్షించాలి.ఇది ఒక్క రోజు పోరాటం కాదు...నిత్య సంకల్పం కావాలి.

# ప్రతి మండలంలో 500 ఇండ్లలో పీఎం సూర్య ఘర్ యోజన... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం**




ప్రతి మండలంలో 500 ఇండ్లలో పీఎం సూర్య ఘర్ యోజన అమలు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పీఎం సూర్య ఘర్ యోజన పథకం అమలు సంబంధిత అధికారులతో మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మన ఇండ్ల పై సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ అందిస్తుందని అన్నారు. 300 యూనిట్ల విద్యుత్తు వాడే వారు 2 సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకుంటే కేంద్ర ప్రభుత్వం 60 నుంచి 78 వేల వరకు సబ్సిడీ అందిస్తుందని అన్నారు. 2 కిలో వాట్ల వరకు కిలో వాట్ కు 30 వేల రూపాయల చొప్పున సబ్సిడీ ఉంటుందని, తర్వాత అదనపు కిలో వాట కు 18 వేల రూపాయల సబ్సిడీ అందిస్తుందని, వీటిని మనం సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకున్న రెండు వారాలలో ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. మన ఇంటి పైన ఏర్పాటు చేసుకున్న సోలార్ విద్యుత్ ప్యానెల్ ఉత్పత్తి చేసిన విద్యుత్ మన అవసరాలకు వాడుకుని మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు అమ్మడం జరుగుతుందని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ద్వారా ప్రతి నెలా వచ్చే 4 లక్షల బిల్లు ప్రస్తుతం రావడం లేదని, నెలకు 30 నుంచి 40 వేల ఆదాయం కలెక్టరేట్ కు వస్తుందని అన్నారు. ప్రతి మండలంలో 500 ఇండ్లు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం క్రింద సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునేలా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఎం. కాళిందిని, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాజు కుటుంబాన్ని ఆదుకుంటాం మెదక్ జిల్లా నాన్ పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు మొహమ్మద్ జఫిరుద్దీన్

**ప్రజాగొంతుక /పాపన్నపేట జూన్ 27**



పాపన్నపేట మండలంలోని మంజీరా ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు ఆరేపల్లి రాజు ఇటీవలే ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగింది రాజు కుటుంబానికి ఎల్లప్పుడు ఆదుకుంటాం మని యూనియన్ సభ్యులు భరోసా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జఫిరుద్దీన్ మంజీరా ఆటో యూనియన్ అధ్యక్షులు బాబర్ క్యాషియర్ రాజా గౌడ్ పాండు శ్రీశైలం శంకర్ గౌడ్ దుర్గేష్ కృష్ణ ఇషాక్ భాయ్ తదితరులు వెళ్లి రాజు ను పరామర్శించడం జరిగింది

# సీనియర్ జర్నలిస్ట్ ఆడెపు మహేందర్ గుండెపోటుతో మృతి

**ప్రజా గొంతుక ప్రతినిధి /హనుమకొండ జూన్ 27 :**



వరంగల్ జిల్లా లో హన్స్ ఇండియా ఇంగ్లీష్ పత్రిక వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మహేందర్ రాత్రి గుండె పోటుతో మృతిచెందటం బాధాకరమని మొన్నటికి మొన్న ఈనాడు వరంగల్ బ్యూరో చీఫ్ దత్తురెడ్డి అకాలమరణం మరువకముందే మరో సీనియర్ జర్నలిస్టు హన్స్ ఇండియా వరంగల్ బ్యూరో చీఫ్ ఆడెపు మహేందర్ (55) గురువారం గుండె పోటుతో మృతి చెందటం తోటి జర్నలిస్టులను శోకసంద్రంలో ముంచింది. ఆడెపు మహేందర్ మృతికి %ఖఔజీ(అయబ%) ప్రగాఢ సంతాపం ప్రకటిస్తున్నది. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతూ తుదిశ్వాస విడువటం బాధాకరం. ఆడెపు మహేందర్ హన్స్ ఇండియా దిన పత్రికలో గత పది హేను సంవత్సరాలు గా ఉమ్మడి వరంగల్ బ్యూరో చీఫ్ గా కొనసాగుతు తనదైన శైలిలో అనేక పరిశోధనాత్మక కథనాలు రాశారు. హైదరాబాద్, ఖమ్మం జిల్లాలో జర్నలిస్ట్ గా పని చేశారు. ఆయన మృతికి %ఖఔజీ (అయబ%) సంతాపం ప్రకటిస్తున్నది. వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నది గాడిపెల్లి మధు (అయబ%) రాష్ట్ర ఉపాధ్యక్షులుకంకానాల సంతోష్ ,పి. వేణుమాధవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తెలిపారు.

# శంకరన్న సొంత నిధులతో రోడ్డు అభివృద్ధి పనులు

**శ్రీరంగాపూర్ అయోధ్యపూర్ తండా మార్గంలో మట్టిరోడ్డుకు నూతన రూపం గ్రామీణ రాకపోకలకు ఊపిరి పట్టనున్న మట్టి రహదారి పనులు శ్రీరంగాపూర్, జూన్ 27(ప్రజా గొంతుక ప్రతినిధి):**



శ్రీరంగాపూర్ మండలంలో శ్రీరంగాపూర్ నుంచి అయోధ్యపూర్ తండా వరకు ఉన్న ప్రధాన మార్గంలో మట్టిరోడ్డు అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయి. ఈ పనులను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న తాను స్వయంగా నిధులు మంజూరు చేసి ప్రారంభించడం గమనార్హం.ఈ రహదారి పునర్నిర్మాణంతో విద్యార్థులు, వృద్ధులు, రైతులు వంటి గ్రామీణ ప్రజలకు నిత్య రాకపోకలు సులభతరం కానున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే బారినుంచి ప్రజలను గట్టెక్కించే మార్గంగా ఈ రహదారి మారనుంది. పనుల నాణ్యత పట్ల పక్కా పర్యవేక్షణ కొనసాగుతుందని మాజీ ఎంపీపీ మంగులాల్ నాయక్ తెలిపారు.ప్రతి దశలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయడంపై గ్రామస్థాయి నాయకులు, ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శశి నాయక్, గ్రామ పెద్దలు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అభివృద్ధి పట్ల శంకరన్న గారి సంకల్పం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు."ప్రజల సౌలభ్యం కోసం ఎప్పుడూ ముందుండటం నాయకుడిగా నా బాధ్యత" అని ఎమ్మెల్యే శంకరన్న పేర్కొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# "రైతన్నల కష్టానికి గౌరవం ఇచ్చిన సీఎం రేవంత్"

### యావత్ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి జై కొడుతున్న వేళ...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి రూ.9,000 కోట్ల పంట పెట్టుబడి సాయం నేరుగా జమ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం పల్లెప్రాంతాల్లో పండుగ వాతావరణాన్ని తెచ్చింది అని బచ్చన్నపేట మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ అన్నారు. జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఇది రైతు సంక్షేమానికి నిదర్శనమని అన్నారు. మాటల కంటే చేతలే గొప్పవి. రైతన్నకు గౌరవం ఇచ్చే పాలన ఇదే. మట్టివాడిని దైవంగా చూసే దృక్పథమే ఈ ప్రభుత్వానికి ఉంది" అని పేర్కొన్నారు.రైతన్న కష్టానికి ప్రభుత్వ మద్దతే గట్టి భరోసా. ఇది నాటిన ప్రతి విత్తనంలో నమ్మకాన్ని నాటిన చర్య" అన్నారు. రెండు లక్షల వరకు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. 500 రూపాయల గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ బిల్లు, ఆరోగ్య బీమా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు , ఇలా కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు రానున్న రోజుల్లో ఇంకా ఎన్నెన్నో పథకాలు అమలుచేసి పేద ప్రజల కు అండగా నిలుస్తుంది అని తెలియజేశారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి యువకులు ,కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని తెలియజేశారు.

# విద్యుత్ సంభందిత ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం



మన సాక్షి గొంతుక న్యూస్/నర్మెట్ట: జాతీయ విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా మండలంలోని హన్మంతాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీమతి శామల అధ్యక్షతన వారి అనుమతితో భూక్య బాలు- లైన్ ఇన్స్పెక్టర్ ప్రమాద రహిత సమాజం కొరకు భద్రత వారోత్సవాలు పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు వారి తల్లిదండ్రుల ఉద్దేశించి విద్యుత్ పరంగా వాడకం లో నాసిరకం కరెంట్ వైర్లతో ఇండ్ల వద్ద ఇనుప రేకులకు తాకే సర్వీస్జి ఐ వైర్ మరియు బట్టలు ఆరవేసే జిఐ వైర్ దండాల పై ప్రస్తుత వర్షాకాలం లో సంభవించే అవాంచిత విద్యుత్ సంభందిత ప్రమాదాల నివారణ గురించి మరియు విద్యుత్ ను పొదుపుగా వాడకం మరియు అత్యవసర సమయంలో సమాచారం కోసంటోల్ ఫ్రీ నెంబర్ 1912 దయల్ చేయడం గురించి సంస్థ ఉన్నతాదికారుల ఆదేశాలతో బడి పిల్లలకు అర్థం అయ్యేవిధంగా అవహాగాన పర్చడం జరిగినది.ఈ కార్యక్రమంలో పి.హేమంత్ అసిస్టెంట్ లైన్మెన్,శ్రీకాంత్ సహాయకులు,ఉపాధ్యాయులు బి.శివరాం,కే.ఆగయ్య,జి.శ్రీనివాస్,జి.అనిత,యస్.స్వప్న,కే.సంగీత,విద్యార్థులు పాల్గొన్నారు.

## పీజేఆర్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 27 (ప్రజాగొంతుక) : గచ్చిబౌలి ఔటర్ రిగ్ రోడ్డు జంక్షన్ నుండి శిల్ప లేఔట్ స్టేజ్ 2 కొండాపూర్ వైపు రూ. 446.13 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 6 లేన్ బై డైరెక్షనల్ పీజేఆర్ ఫ్లై ఓవర్ ను నేడు మధ్యాహ్నం 3.00 %ూవీ% గంటలకు ముఖ్యమంత్రి వంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్, జోనల్ కమిషనర్ హేమంత్ బొర?డే, డీసీ ప్రశాంతి సీఈ ప్రాజెక్ట్స్ భాస్కర్ రెడ్డి, ప్రాజెక్ట్స్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియచేస్తున్నానని ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం వలన ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు సాంత్వన చేకూరునని, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ప్రతినిది, జూన్ 27 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ ఆదర్శనగర్, ప్రశాంతినగర్, బాపునగర్ లలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఇంజనీరింగ్ విభాగం అధికారులు, స్థానిక నాయకులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. సీసీ రోడ్డు పనులను పరిశీలించడంతో పాటు స్థానికంగా పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్ లో డ్రైనేజ్ వ్యవస్థపై ప్రత్యేక ద ృష్టి సారించమని బస్తీలలో డ్రైనేజీ సమస్య ఉన్న చోట ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిష్కరించాలని, ఆ తర్వాతే సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందరరేగా బస్తీ వాసులు పలు సమస్యలను కార్పొరేటర్ గారి ద ృష్టికి తీసుకురాగా, వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు

## మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం కార్పోరేట్ హాస్పిటల్ కు కు సమానంగా ఎం.సి.హెచ్ ఆసుపత్రి లో మౌలిక వసతులు కల్పించామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న స్త్రీల వైద్యం ఓపి, ల్యాబ్, క్యాంటీన్ లను కలెక్టర్ పరిశీలించారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్



ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి విజయ్ కుమార్పరిగి లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు పరిగి పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు.ప్రజలకు మేమున్నామనే భరోసా కల్పించేందుకు ,శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్ర వారం జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలచే పరిగి పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమై గాంధీ చౌక్ , బహార్ పేట్ చౌరస్తా, ఖాన్ కాలనీ, టీచర్ కాలనీ బస్టాండ్ వరకు నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఉండారని ,ఏదైనా సమస్యలు వస్తే పోలీస్టేషన్ ని పోలీసులను ఆశ్రయించాలని అన్నారు. తప్పు చెయ్యనప్పుడు ఎవరికి తలవంచనవసరం లేదని అన్నారు.. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్పీ శ్రీనివాస్, సిఐ శ్రీనివాస్ రెడ్డి ,ఎస్సై సంతోష్ కుమార్ సిబ్బంది ,అర్ ఏ ప్ అధికారులు, అసిస్టెంట్ కమాండెట్ జితేందర్ నందువార్ రాంచెందర్ ,ఇనిస్పెక్టర్ రవిందర్ రోషన్ ,బి.రాజు ,కెఆర్ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల కస్తూరిబాలో అసిస్టెంట్ కుక్ పోస్ట్



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిలో అసిస్టెంట్ కుక్కు ఉద్యోగ పోస్టుకు దరఖాస్తులు చేసుకోవడానికి జూన్ 28 శనివారం సాయంత్రం ఐదు గంటలకు దరఖాస్తులు స్వీకరించబడతాయని విద్య అర్హతలు పదవ తరగతి ఉత్తీరు?లై ఉండాలి ఏదేని గురుకుల సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో వంట చేసిన అనుభవం ఉండాలి మండల విద్యాధికారి వై రమేష్ తెలిపారు.

## సాధారణ ప్రసవాల వైద్యులు ప్రోత్సహించాలి..



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకులల్ల వీరేశం ప్రజలలో పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రికి మంచి పేరు వచ్చిందని, దానిని నిలబెట్టుకునెలా మన పని తీరు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక ృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ఆసుపత్రి పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లా ఆసుపత్రికి ప్రజా ప్రతినిధులు, ప్రజలలో మంచి పేరు వచ్చిందని, ఆసుపత్రిలో బాగా చూస్తున్నారు, మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ప్రజలలో నమ్మకం కల్గుతుందని, ఆ విశ్వాసం నిలబెట్టుకునేలా మనం పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సి-సెక్షన్ ఆపరేషన్ లు అధికంగా జరుగుతున్నాయని, మొదటి కాన్పు కేసులు ఆరోగ్యం సహకరిస్తే సాధారణ ప్రసవాలు చేయాలని అన్నారు. ప్రతి నెలా ప్రభుత్వ ఆసుపత్రులలో లో ప్రసవాల సంఖ్య కూడా తగ్గుతుందని, మన దగ్గరే అధికంగా ప్రసవాలు జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.





## మండల సమాఖ్య కార్యాలయంలో ఒకరోజు శిక్షణ శిబిరం..

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం కేంద్రంలోని మల్లికార్జున మండల సమాఖ్య కార్యాలయంలో నూతనంగా ఎంపిక కాబడిన గ్రామ సంఘం పదాధికారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమంను సెర్ప్ సిఈవో ఆదేశాల మేరకు శిక్షణా ఏర్పాటు చేసినట్టు ఏపీఎం లతా మంగేశ్వరి తెలిపారు. ఈ శిక్షణ గ్రామ సంఘాలను ఏ విధంగా బలోపేతం చేయాలి, కార్యక్రమాలను ,సేవలను ఏ విధంగా అందించాలి అనే వివరాలను శిక్షణ ఇవ్వడానికి సెర్ప్ నుండి సిఆర్పి క ృష?వేణి, ఉపేంద్ర రావడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆలేటి స్వప్న, సెర్ప్ సిబ్బంది సీసీలు మారేళ్ల శ్రీనివాస్, పాలితం మల్లయ్య, కొమురయ్య, విజయ, రాజకుమారి, అకౌంటెంట్ భవాని, పవన్ కుమార్ తో పాటు గ్రామ సంఘం నాయకురాలు పాల్గొన్నారు.

## ఏడుపాయలహుండీ ఆదాయం రూ. 48.48 లక్షలు




ప్రజాగొంతుక /పాపన్నపేట జూన్ 27ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.శుక్రవారం గోకుల్ ఫంక్షన్ హాల్ లో హుండీ లెక్కింపు చేపట్టారు.గడిచిన 60 రోజులకు గాను రూ.48.48 లక్షల ఆదాయం సమాకూరినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ వెల్లడించారు.అసిస్టెంట్ కమిషనర్,పర్యవేక్షణ అధికారి అంజనీ దేవి,ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,ప్రతాప్ రెడ్డి, శ్యామ్,వెంకట అన్నమాచార్య సేవా సమితి సభ్యులు గాజుల కృష్ణ,మమత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చేసిన వారికి, జైలు శిక్ష..




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకులల్ల వీరేశం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పి.సి.పి.యన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంను డా. జి. అన్నా ప్రసన్నకుమారి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో 32 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినాయి అన్నారు. వీటిలో ప్రతి నెల కొన్నింటిని తనిఖీ చేస్తూ, అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నాము అని అన్నారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం -1994 (పి. సి. పి. ఎన్.డి.టి.) ప్రకారం పుట్ట బోయే బిడ్డ అడ, మగ అని చెప్పడం నేరం. లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయుమని అడిగిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.10,000/-ల జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నది అని అన్నారు. ఈ రోజు కమిటీలో మార్పు చేర్పులకు దరఖాస్తు చేసుకున్న స్కానింగ్ కేంద్రాల దరఖాస్తులను పరిశీలించి, మార్పులకు అనుమతించడం జరిగింది అని అన్నారు.ఈ సమావేశంలో డా. వి. వాణిశ్రీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ (యం.హెచ్.ఎన్), డా. స్రవంతి, గైనకాలజిస్ట్, డా. శ్రీదేవి, గైనకాలజిస్ట్, కె. రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి, అద్యక్షులు, శ్రీమతి స్నేహ జిల్లా సమైక్య అధ్యక్షురాలు తదితరులు పాల్గోన్నారు.